# అద్భుతమైన ఆశీర్వాదపు శక్తి

రిచర్డ్ బ్రున్‌టన్



# అద్భుతమైన ఆశీర్వాదపు శక్తి

– రిచర్డ్ బ్రున్టన్

# విషయసూచిక


1. ముందుమాట
2. ఉపోద్ఘాతము
3. మొదటి భాగము : ఆశీర్వాదము ఎందుకు
4. అంతర్దృష్టి
5. మన మాటలోని శక్తి
6. మంచి మాట్లాడుటనుండి ఆశీర్వదించుట వరకు మారుటు (కదలుట)
7. క్రైస్తవ ఆశీర్వాదము అంటే ఏమిటి ? మన ఆత్మ సంబంధమైన అధికారం
8. రెండవ భాగం : ఎలా చేయాలి
9. కొన్ని ప్రాముఖ్యమైన నియమములు
10. శ్రేష్ఠమైన మాట కలిగిన జీవన విధానము కలిగియుండుట
11. ఏం పలకాలో పరిశుద్ధాత్ముని అడుగిడి
12. ఆశీర్వాదము మధ్యవర్తిత్వమునకు భిన్నమైనది
13. తీర్పు తీర్చకుడి
14. ఉదహరించుటకు ఒక మాదిరిగా
15. విభిన్న పరిస్థితులు ఎదుర్కొనవచ్చు
16. నిన్ను ధూషించి, శపించువారిని ఆశీర్వదించుట
17. నిన్ను బాధించి, తృణీకరించువారినిని ఆశీర్వదించుట
18. నిన్ను రెచ్చగొట్టే వారిని ఆశీర్వదించుట
19. నిన్ను నీవే శపించుకొనుట కంటే ఆశీర్వదించుకోవాలి
20. గుర్తించి శాపములను విరుగగొట్టుట
21. ఒకని నోరును ఆశీర్వదించుట

22. ఒకని మనస్సును ఆశీర్వదించుట

23. నీ కుటుంబమును(ఇంటిని) వివాహము,
పిల్లలను ఆశీర్వదించుట

24. తండ్రి ఆశీర్వాదము

25. ప్రవచనమును విడుదల చేయుట ద్వారా
ఇతరులను ఆశీర్వదించుట

26. నీవు పనిచేయు -స్థలమును ఆశీర్వదించుట

27. నీ సమాజమును ఆశీర్వదించుట

28. భూమిని ఆశీర్వదించుట

29. దేవుని ఆశీర్వదించుట

30. రచయిత ముగింపు మాటలు.

31. అన్వయించుకొనుట

32. క్రైస్తవునిగా ఎలా అవ్వగలవు ?

# ముందుమాట

శక్తివంతమైన సందేశం కల్గిన ఈ చిన్న పుస్తకాన్ని చదవాలని మిమ్ములను ప్రొత్సహించుచున్నను మీలో తప్పక మార్పుకలుగును.

నేను రిచర్డ్ బ్రున్‌టన్ ఒక ఉదయకాలం అల్పాహారం తీసుకొనుచుండగా ఆశీర్వాదములో ఉన్న శక్తిని గూర్చిన సందేశం ప్రభువు బయలుపరచినారు దానిని నాకు తెలియచేసినప్పుడు, నేను వెంటనే, ఆ ప్రత్యక్షత అనేక జీవితాలను ప్రభావితం చేసే శక్తి ఆ సందేశంలో ఉన్నదని గ్రహించాను.

మా సంఘంలో పురుషులు కూడికలో ఆ సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాను. వారు ఎంతో మంచిదిగా ఎంచి సంఘము అంతా ఇది వినవలసిన సందేశం అని తలంచారు. ప్రజలు ఈ బోధను ఆచరించుట ప్రారంభించారు. అనుదిన జీవితంలో దాని ఫలితంగా ఎన్నో అద్భుతమైన సాక్ష్యాలు వినగలిగాం. ఒక వ్యాపారవేత్త తన వ్యాపారం రెండు వారాలలో నష్టాల నుండి లాభాలు పొందినాను అని తెలియజేసెను. మరికొంతమంది వారి శరీరములను ఆశీర్వదించుట ప్రారంభించినప్పుడు స్వస్థతలు కలిగెను. తద్వారా, అనేకులు ఈ సందేశమును వినుటకు వినిపించుటకు మార్గములు తెరువబడెను.

ఉగాండా, కెన్యా దేశాలలో నేను దైవ సేవకుల సదస్సులలో మాట్లాడవలసియున్నది, దైవసేవకులు ఉజ్జీవింప బడుటకు అక్కడ సమకూర్చబడిరి. అయితే నాతో రిచర్డ్‌ను తీసుకొని కెన్యా, ఉగాండా వెళ్లాను. ఆ సదస్సులో ఒక కూడికలో ఆశీర్వాదమును గూర్చిన అంశం రిచర్డ్ బోధించెను. ఆ సందేశం ఎంతోకాలంగా వారిలో ఉన్న నూన్యత, భావం బ్రద్దలు చేసాయి. అక్కడ ఉన్న దైవ సేవకులలో ఇంతకుముందు తండ్రుల చేత ఆశీర్వదించబడిన అనుభవాలు లేవు, రిచర్డ్ తండ్రి స్థానంలో నిలువబడి అందరిని ఆశీర్వదించెను. అక్కడ గొప్ప ఆనందంతో నింపబడినవారై కన్నీటితో స్తుతించి, ఆత్మ సంబంధమైన విడుదల పొందినవారై వెంటనే వారి జీవితంలో ఎంతో మార్పుచెందారు.

ఇతరులను మాట ద్వారా క్రియ ద్వారా ఆశీర్వదించుటలో ఎంత ప్రభావం

ఉన్నదో గ్రహించి నాటినుండి ఇతరులను మాటద్వారా, క్రియద్వారా ఆశీర్వదించుటకు అవకాశముల కొరకు కనిపెట్టుచుంటిని. నేను చెప్పిన చేసినదాన్ని బట్టి ఈ చిన్న పుస్తకం మిమ్ములను ఆనందపరచునని, ఈ విధానం మీ జీవితాలలో అవలంబిస్తే అనుసరిస్తే, మీ ఫలములు  దేవుని రాజ్యవ్యాప్తిలో విస్తరించి ప్రవహించును.

**జెఫ్ విల్‌కున్స్**

**జెఫ్ విల్‌కున్స్ మినిస్ట్రీస్**

ప్రోమిస్ కీపర్స్ మాజీ ఛైర్మన్

అక్లాండ్, న్యూజిలాండ్.

దేవుడు రిచర్డ్ గారికి ఆశీర్వాదములో ఉన్న అద్భుత శక్తిని వాటిని ఇతరుల మీదకు ప్రకటించుటకు వారిని ఆశీర్వదించెను.

రిచర్ట్ గారు వారి బోధకు అనుగుణంగా జీవించుట ద్వారా, అది ప్రమాణికంగా తీసుకొని వెంటనే ప్రజలు వారి జీవితాలలో అన్వయించుకొనిరి.

ఈ కారణం చేత మా ప్రామిస్ కీపర్స్ ప్రతి పురుషుల సమాజంలో రిచర్డ్స్ గారిని మాట్లాడుటకు ఆహ్వానించే వారము ఈ సందేశాలు ఎంతోమందిని ప్రభావితం చేసి, జీవితంలో ఎంతో పరివర్తన తెచ్చాయి.

ఆశీర్వాదము అనె అంశం మా ప్రామిస్ కీపర్స్ పురుషుల సమావేశాలలో ఆశీర్వాదము, దీవెన, మాటలో శక్తి అనే అంశాలు వారి హృదయాలను కొల్లగొట్టాయి, ఎంతో సానుకూలమైన దృక్పథం ఈ సందేశంపై కలిగింది. అక్కడ ఉన్న అనేకమంది పురుషులు ఆశీర్వదించబడినారు వారిలో ఎవ్వరికి ఇతరులను ఆశ్వీరదించిన అనుభవాలు లేవు. రిచర్డ్ గారి సందేశం విన్నతరువాత వారు శక్తివంతమైన ఆశీర్వాదమును పొందుకొని, తండ్రి, కుమార పరిశుద్ధాత్మ నామములో ఇతరులను ఆశీర్వదించుటకు వారు సిద్ధపడిరి.

ఆశీర్వాదములో అద్భుతమైన శక్తి అను రిచర్డ్ పుస్తకమును దేవుని సంపూర్ణమైన ఆశీర్వాదమును మన కుటుంబాలకు, సమాజానికి, దేశానికి విడుదల చేయుటకు శక్తివంతమైన సాధనమని నేను అభినందిస్తున్నాను.

**పాల్ సభ్రిట్జీ**

ప్రామిస్ కీపర్స్ మాజీ జాతీయ అధ్యక్షులు

అక్లాండ్, న్యూజిలాండ్

# ఉపోద్ఘాతము

ఆశక్తికరమైన వార్త వినుటకు అందరు ఇష్టపడుదురు, అది ప్రకటించవలసివస్తే మరింత ఆనందం, ఆశీర్వదించుటలో ఉన్న విలువను నేను కనుగొన్నప్పుడు బైబిల్ లో చెప్పబడిన ఉపమాన రీతిగ పొలములో ఒకడు ధననిధి కనుగొన్న వాని వలే నేను ఉన్నాను. ఎంతో ఆశక్తితో నా అనుభవాలు ఆలోచనలు పాస్టర్ జెఫ్ విల్కున్డ్ గారికి తెలియచేసాను. 2015 ఫిబ్రవరి మాసంలో వారి సంఘములో జరిగే పురుషుల కూడికలో మాట్లాడమని కొరినారు. ఆ సందేశం వారిని ఎంతగానో ఆకట్టుకోవడంతో వారి సంఘం అంతటికి ఈ సందేశం వినిపించాలని ఆశించారు.

నేను ఆ సంఘంలో మాట్లాడినప్పుడు కరిష్మా పరిచర్యలు నడిపిస్తున్న రెవ. బ్రైన్ ఫ్రాన్స్ గారు న్యూజిలాండ్ ప్రామీస్ కీపర్స్ పరిచర్య నడిపిస్తున్న పాల్ సబ్రిడ్జ్ ఆ సభకు హాజరయ్యిరి. దీనిని బట్టి న్యూజిలాండ్, ఫిజి ప్రాంతాలలో ఉన్న కరిష్మా సంఘాలలో మరియి ప్రామిస్ కీపర్స్ పురుషుల కూడికలలో ఆ సందేశం అందించుట జరిగింది. విన్న అనేకమంది సందేశమును హత్తుకొని ఆచరించుట ప్రారంభించగా గొప్ప ఫలితాలు కొనుగొన్నాము.

దేవుని రాజ్యమును గురించి ఈ విధమైన దృక్పదమును మేము ఎప్పుడు వినలేదు అని ఎంతో అభినందించారు. ఆశీర్వదించుట అనే వాక్య పరిచర్య 2015 చివరి నాటికి విస్తరించింది. 2015వ స్థానిక పాస్టర్స్‌తో పాటు ఆసదస్సుకు అమెరికా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా నుండి వచ్చిన వర్తమానికులు ఆ సందేశం విని ఎంతో శక్తివంతమైనదని నన్ను ప్రోత్సహించి ఆ సందేశం విస్తృత పరచుటకు బలపరిచిరి.

నాకు ఈ అంశంపై లోతైన విషయాలు వ్రాయాలని వెబ్‌సైట్ నిర్మించాలని లేదు, సూక్ష్మంగా అర్ధమయ్యే ఆశీర్వాదపు సందేశం కఠినతరం అవ్వకూడదని నా ఆలోచన. అంతేగాక లోతైన విషయాలతో కూడిన సందేశాలు ఇప్పటికే ఉన్నవని ఆ పనికి పూనుకొనలేదు. ఈ సందేశం చాలా సాధారణమైనది అందుకే ఈ చిన్న పుస్తకం.

దైవజనులు కెర్రి క్రిక్ఉడ్ వ్రాసిన ది గ్రేస్ ఔట్‌పోరింగ్ పుస్తకం నుండి కొన్ని ముఖ్య వాక్యాలు తీసుకున్నాను. అలాగే రాయ్‌గాడ్విన్ - దేవ్ రాబర్ట్స్ వ్రాసిన

ఆశీర్వదించే ప్రజలుగా ఉండుట అనే పుస్తకం మరియు ఫ్రాంక్ హమాండ్ గారు వ్రాసిన ది ఫాదర్స్ బెసింగ్స్, మోరిస్ బర్క్విస్ట్ వ్రాసిన ది మిరకల్ అండ్ పవర్ ఆఫ్ బ్లెసింగ్ పుస్తకాలనుండి నేను నేర్చుకున్న వాటిని మరికొన్ని పుస్తకాల నుండి ప్రజలనుండి నేర్చుకున్నవాటిని అన్ని కలిపి ఇందులో పొందుపరిచాను. ఆశీర్వదించుటలో ఉన్న శక్తిని కనుగొన్నవారు దానిని ఆచరించేవారు ఎవరైనా నూతన జీవిత విధానాన్ని పొందుకుంటారు. నేను ప్రతిరోజు విశ్వాసులను అవిశ్వాసులను కాఫీషాపులలో, రెస్టారెంట్లలో, వీధులలో ఉన్న వారందరిని నేను ఆశీర్వదించెడి వానిని నేను అనాధలను, అక్కడ పనిచేయువారిని విమానంలో పనిచేస్తున్న ఎయిర్ హోస్టెస్‌ని, పూలవారిని, పశువులను, వ్యాపారస్తులను, వైధ్యాధికారులను ఆశీర్వదించుచున్నాను. నేను తండ్రి ఆశీర్వాదము ప్రకటించునప్పుడు పెద్దవారైన స్త్రీ పురుషుల సహితము నా గుండెలపై పడి ఏడ్చిన వారిని నేను చూచితిని.

నేను అవిశ్వాసులతో మాట్లాడినప్పుడు నేను నీ కొరకు ప్రార్ధించవచ్చా? అని అడిగేదాని కంటే నిన్ను, నీ వ్యాపారమును , వివాహమును ఆశీర్వదించ వచ్చా ! అని అడిగినప్పుడు ఎంతో మెరుగుగా అనిపించేది. ఈ విధంగా నా ప్రేమను వ్యక్తపరచినప్పుడు నాకు తెలిసిన ఒక కుటుంబం దేవుని ప్రేమను ఏసుక్రీస్తు యొక్క రక్షణ శక్తిని గూర్చి అనేక సంవత్సరములు నాతో తర్కించిన వారు దేవుని ప్రేమను తెలుసుకోగలిగారు. వచ్చిన ఫలితాలను బహిరంగంగా చెప్పను గాని ఆశీర్వదించుట వలన ఎన్నో జీవితాలు మార్పు చెందాయి, అవి నన్ను కూడా మార్చాయి.

ఆశీర్వదించుట దేవుని స్వభావం. మనం దేవుని స్వరూపంలో చేయబడిన వారం. మన జీవితాలు రూపాంతరం చెందుటకు క్రీస్తు సాధించిన విజయంతో ధైర్యము కలిగి అధికారంతో విశ్వాసంతో అడుగులు వేయాలని పరిశుద్ధాత్ముడు కోరుచున్నాడు. ఈ పుస్తకం ఖచ్చితంగా మీకు ఉపయోగకరంగా ఉంటుంది. క్రీస్తు మనలను శక్తిహీనులుగా విడిచిపెట్టలేదు. నీ చుట్టూ ఉన్న ప్రపంచమును మార్చేశక్తి ప్రతి పరిస్థితులలో ఆశీర్వాదము పలుకుట ద్వారా సాధ్యమౌతుంది. ఈ ఆత్మీయ కృపను నిర్లక్ష్యము చేయవద్దు, ఆశ్వాదించండి.

**– రిచర్డ్ బ్రున్‌టన్**

# మొదటి భాగం

## ఎందుకు ఆశీర్వాదం !

# అంతరదృష్టి

నా భార్య నికోలా న్యూకెలడోనియన్ ప్రాంతవాసి గనుక కొంతకాలం ఆ ప్రాంతములో ఆమెతో ఉండుటకు ఫ్రెంచ్ భాషను నేర్చుకొనవలసి వచ్చినది. న్యూకెలడోనియన్ అనే ప్రాంతం ఎక్కువగా కథోలిక విశ్వాసం గలవారు అయితే వారు కథోలిక విశ్వాసం కలిగినా ఇంకా చీకటి సంబంధమైన మత విశ్వాసం కలవారని కొంతకాలమునకే గమనించగలిగాను. అక్కడ వారి వారి భవిష్యత్తును తెలుసుకొనటం కోసం కొంతమంది మానవాతీత శక్తుల గలవారిని నమ్మి వారి భవిష్యత్తులు తెలుసుకొనుటకు ప్రయత్నించటం చాలా సాధారణం, అయితే అది మాంత్రిక విద్య క్షుద్ర శక్తులు అని గ్రహింపకే వాటిని ఆశ్రయించుచున్నారు.

20సంవత్సరములు ఉన్న యవ్వనస్తురాలు తన వ్యాధినుండి స్వస్థత కొరకు మాంత్రిక శక్తులను ఆశ్రయించిన ఆమె దగ్గరకు నా భార్య నన్ను తీసుకొని వెళ్లింది. అయితే కొంత కాలానికే మానసికంగా కృంగిపోయి కృశించిపోయెను. ఆమె క్రైస్తవరాలని నేను గ్రహించాను. యేసు నామములో ఆమెలో ఉన్న దురాత్మలు వదలిపోవాలని ప్రార్థించాను. అక్కడ ఉన్న కథోలికదైవ సేవకులు కూడా ప్రార్థించెను. ఆ యవ్వనస్థురాలు ప్రార్థన తరువాత విడుదల పొందెను. ఆ తరువాత ఆమెను ఆసుపత్రి నుండి ఇంటికి పంపివేసిరి.

కథోలిక విశ్వాసం కలవారైయుండి ఇంకను అన్యదేవతలను క్షుద్రపూజలను, మాంత్రిక శక్తులను ఆశ్రయించేవారు కొంతమంది కలరు. ఒక రోజు ఎంతో కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఒక వ్యక్తిని కలిసాను. ఒక రోజు అతనితో నేను నీ దగ్గర ఉన్న పెద్ద బుద్ధ విగ్రహమును తీసివేస్తే నీకు స్వస్థత కలుగుతుందని చెప్పాను. అయితే ఆ పెద్ద విగ్రహముతోపాటు అనేక ఇతర విగ్రహాలు కలిగియున్నాడు వాటిని తీసివేయుటకు అంగీకరించలేదు, మృతమైనవి ఎలా నన్ను వ్యాధిగ్రస్తునిగా చేయగలవని ప్రశ్నించెను. అయితే కొన్ని రోజుల తరువాత కనిపించిన ఆ వ్యక్తి అలాగే వ్యాధిలో ఉన్నాడు. నా సలహా మేరకు నేను చెప్పినట్లుగా ఆ విగ్రహాలు అతను తొలగించినప్పుడు అతడు కడుపునొప్పి నుండి విడుదల పొందెనని సాక్ష్యమిచ్చెను. మరియొక

సందర్భములో క్యాన్సర్‌తో బాదపడుతున్న ఒక స్త్రీ ఇంటికి వెళ్లాను. అక్కడ ఉన్న బుద్ధ విగ్రహాలను తొలగించుకోమని కోరాను. వెంటనే ఆమె భర్త వాటిని తీసివేసెను. నేను ఆమెపై ఉన్న శాపములను యేసు నామములో బంధించగా ఆమె శరీరమంతా చల్లగా మారి ఇటు అటు కదులుట ప్రారంభించెను. ఆమె తలలోనుండి దురాత్మలు వెళ్లిపోయెను. అక్కడ ఆమె నేపద్యమునకు వ్యతిరేకంగా నేను నా భార్య అక్కడ వారికి మేము ఉన్న ఇంటిలోనే శాపముల గూర్చి వాటి విడుదల గూర్చి బోధించుటకు ప్రార్ధనా గుంపును ప్రారంభించాను. బాడీ వర్క్ అనె డెరిక్ ప్రిన్స్ గారి పుస్తకం ఆధారంగా బోధించాను. డెరిక్ ప్రిన్స్ 20వ శతాబ్ధములో ప్రఖ్యాతి గాంచిన బైబిల్ బోధకుడు నేను ఫ్రెంచి భాషలో వర్తమానం సిద్ధపరుస్తుండగా శాపము అను మాటకు **"మేల్‌డిక్షన్"** అనే పదం వాడుక అయితే ఆ మాట తిట్టుటకు, దూషించుటకు ఉపయోగించబడే మాట అని తెలుసుకున్నాను. అలాగే ఆశీర్వదిచుటకు **"బెనిడిక్షన్"** అనే మాటను ఉపయోగిస్తారు. అనగా దీవెన అని అర్ధం, ఈ రెండు పదాల మూల మాటలు చూస్తే చెడ్డ మాటలు, మంచి మాటలుగా గమనించాలి.

గతంలో శాపం, ఆశీర్వాదమును సరిపోల్చినప్పుడు శాపం అంటే చీకటని, భారమైనది, ప్రమాధకరమని. ఆశీర్వాదమంటే తేలికైనదని నా అవగాహన. ఇంతకు ముందు శాపమును గురించిన బోధను విన్నాను గాని ఆశీర్వాదమును గురించిన బోధ విని ఉండలేదు. అంతేగాక ఇతరులను ఆశీర్వదించుట దాని ప్రభావాన్ని గురించి ఎవ్వరియొద్దనుంచి వినలేదు. వాస్తవానికి క్రైస్తవులుగా ఎవ్వరికైనా ఉత్తరం వ్రాసిన, ఈ-మెయిల్ పంపిన అలవాటుగా ఆశీర్వాదం అనే పదం ఉపయోగిస్తాం తప్ప అర్ధవంతంగాను, ఉద్దేశపూర్వకంగా చెప్పం. కొంతకాలానికి **మేల్‌డిక్షన్, బెనిడిక్షన్** అనుపదాల గురించి ఆలోచించాను, నేను చెడు పలికితే దానిలో శక్తి ఉండగలిగితే మంచి పలికినప్పుడు కూడా శక్తి కలిగి ఉంటుంది, అది దేవుని పేరట పలికినప్పుడు ఇంకా శక్తి వంతంగా ఉంటుందని గ్రహించాను.

ఈ ప్రత్యక్షతతో కలిపి మరిన్ని ఆలోచనలు ఆశీర్వదిచుటలో ఉన్న శక్తిని కనుగొనుటకు సిద్దపడదాం.

## మన మాటలో శక్తి

మాటలో ఉన్న శక్తిని గురించి అనేక మంచి పుస్తకాలలో వ్రాయబడియున్నది. వాటిని మరలా చెప్పుటలేదు గాని ఈ అంశములో నేను నమ్మిన వాటి యొక్క సారాంశమును ప్రాముఖ్యంగా వివరించాలనుకుంటున్నాను.

***సామెతలు 18:21 జీవ మరణములు నాలుక వశము దాని యందు ప్రీతి పడువారు దాని ఫలము తిందురు.***

మాటలు చాలా శక్తి కలిగినవి, అవి నిర్మాణాత్మకమైనవైనా చెడ్డమాటలైనా సరే. మనం మాట్లాడే ప్రతి మాట ఒక్కొక్క స్వరంలో మాట్లాడతాం, ఆ స్వరం మాటలకు భావాలను కలిగిస్తాయి. మనం జీవాన్ని, మరణాన్ని మన మాటలు వినే వారికి కలిగిస్తాం.

***"మత్తయి సువార్త 12:35-37, హృదయమందు నిండియుండుదానిని బట్టి నోరు మాట్లాడును గదా సజ్జనుడు తన మంచి ధననిధిలోనినుండి సద్విషయములు తెచ్చెను. దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములు తెచ్చును".***

కావున క్లిష్టమైన మనస్స కలవారు క్లిష్టమాటలనే తన నాలుకతో పలుకును, స్వనీతి గలహృదయం తీర్పు తీర్చు మాటలను, కృతజ్ఞతారాహిత్యమైన హృదయమును, పిర్యాదులు చేసే మాటలను కలిగించును. అలాగే మోహపు హృదయాలు వాటికి తగ్గ ఫలములనే ఫలియించును. సాంఘీక మాద్యమాలు ప్రతిరోజు వీటినే పలుకుచున్నాయి. మానవ స్వభావాలు ప్రజలపై వారి పరిస్థితులపై మంచి మాటలు పలుకుట లేదు. ఒకరిగూర్చి మంచి మాటలు పలుకుటకు వారు మరణించే వరకు వేచి ఉండకూడదు. ప్రేమ గల హృదయమునుండి మంచి ధననిధి వచ్చును. దయగల మాట మాట్లాడించును. సమాధాన మనస్సునుండి సమాధానకరమైన మాట వచ్చును. మనం వేటిని ప్రేమిస్తామో వాటి ఫలము భుజిస్తాము. మనం ఏది విత్తుతామో అదే కోస్తాం. అది మంచిదైనా చెడ్డదైనా మరియొక మాటలో చెప్పాలంటే, నీవు ఏది పలికితే అది నీకు జరుగును. ఈ విషయమై నీవు ఏమనుకుంటున్నావు ?

విశ్వాసులైనా, అవిశ్వాసులైనా జీవపు మాటలు మాట్లాడగలరు, ఉదా॥ కుమారుడా నీవు మంచి గృహాన్ని కట్టావు, రానున్న రోజులలో అద్భుతమైన నిర్మాణకుడుగా మారెదవు అని చెప్పుట.

తిరిగి జన్మించిన విశ్వాసి నూతన హృదయం కలిగియుంటాడు. ***2కొరింధి 5:17" కాగా ఎవ్వడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదితో క్రొత్తవాయెను.*** కావున క్రైస్తవ విశ్వాసులమైన మనం ఎక్కువగా మంచిని మాట్లాడుతూ, చేస్తూ చెడును విడిచేవారిగా ఉండాలి. మన హృదయంలోని మాటలు జాగ్రత్తగా కాచుకోకపోతే మనం పతనం అయ్యే ప్రమాధం ఉంది. వీటిని గురించి ఆలోచించినప్పుడు మనం ఎంత శాపమును తెలియకుండా, ఇష్టం లేకుండా పొందుచున్నామో గ్రహిస్తే ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## మంచి మాట్లాడుట నుండి ఆశీర్వదించుట వరకు వచ్చుట : మన పిలుపు

క్రైస్తవులు క్రీస్తు జీవము మనలో ప్రవహిస్తున్న వారముగా కేవలం మంచి మాట్లాడు వారమేగాక ప్రజలపై, పరిస్థితులపై ఆశీర్వాదము మాట్లాడే వారుగా, అందించే వారుగా ఉండాలి, వాస్తవానికి  అందుకొరకే మనం పిలువబడ్డాం ఆశీర్వదించటమే మన పిలుపు  1పేతురు 3:9 ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడునకు ప్రతి కీడైనను, దూషణకు ప్రతి దూషణనైనను చేయక దీవించుడి. ఆశీర్వదించుటకు, ఆశీర్వాదం పొందుటకు మనం పిలువబడ్డాం, ఆదాం, హవ్వలతో దేవుడు మాట్లాడిన మొదటి మాట ఆశీర్వాదం ఆది 1:28 దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి. సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.

వారు ఫలించునట్లు దేవుడు వారిని ఆశీర్వదించెను, ఆశీర్వదించుట దేవుని స్వభావం, దేవుడు చేయు పని అదే. మనం దేవుని వద్దనుండి వచ్చిన వారము, మనకు కూడా ఇతరులను ఆశీర్వదించుటకు అధికారం, శక్తి కలవారము. యేసు పరలోకమునకు ఆరోహణము అవుతుండగా యేసు చివరిగా చేసిన పని శిష్యులను

ఆశీర్వదించెను.

లూకా 24:50-51 ఆయన బేతనీయ వరకు వారిని తీసుకొని పోయి చేతులెత్తి వారినాశీర్వదించెను. వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను.

యేసే మనకు మాదిరి ఆయన చేసిన పనులే మనం ఆయన నామములో చేయాలని ఆజ్ఞాపించబడ్డాము. ఆశీర్వదించుట కొరకు మనం రూపొందించబడ్డాము.

# క్రైస్తవుని ఆశీర్వాదము ఏది ?

పాత నిబంధన గ్రంథములో ఆశీర్వాదము అనే పదం బరాక్ అనే హెబ్రీ పదమునుండి వచ్చినది. దీని భావం దేవుని ఉద్దేశ్యము పలుకుట. నూతన నిబంధనలో ఆశీర్వాదం అనే పదం **యూలోగియా** అనే గ్రీకు పదం నుండి వచ్చెను. దాని ద్వారా **యూలోజి** అనే పదం వచ్చెను. దీని భావం మంచి మాట్లాడుట లేదా ఒక వ్యక్తిపై దేవుని అనుగ్రహము, ఉద్దేశ్యము మాట్లాడుట అని అర్థం. దేవుడు ఎక్కువ భాగం తన జ్ఞానంతో భూమిమీద తన పనిని తన ప్రజల ద్వారా పూర్తి చేయాలని పరిమితి చేసుకొనెను. ఈ రీతిగా దేవుడు తన రాజ్యమును భూమి మీదికి తేవాలని ఆశించుచున్నాడు. అదే రీతిగా తన పక్షముగా భూమిమీద ప్రజలను ఆశీర్వదించాలని కోరుచున్నాడు. కావున క్రైస్తవునిగా దేవుని ఉద్దేశ్యమును, ఆశీర్వాదమును ప్రజలపై పరిస్థితులపై క్రీస్తు నామములో మాట్లాడెను. నేను ఈ రీతిగా విశ్వాసంతో ప్రేమతో చేస్తే పరలోకపు శక్తి నా వెనుక ఉండి నేను పలికిన మాటపై ఉండును. అప్పుడు ఉన్న స్థితిగతుల నుండి ప్రభువు కోరుకున్న స్థితిగతులు మనలో కలుగుటకు మార్పులు కలుగునని నిరీక్షణ కలిగియుందుము. ఎవ్వరైనా ఉద్దేశ్య పూర్వకంగా ప్రేమతో ఆశీర్వదిస్తే ఆవ్యక్తి పట్ల దేవుని ప్రణాళికలు జరుగుటకు మనం ప్రేరణగా ఉందుము.

మరియొక ప్రక్క ఎవరైనా బాహాటంగా, ఉద్దేశ్యపూర్వకంగా అపవాది ఉద్దేశ్యములు, ఎవరిపట్లయినా మనం మాట్లాడితే వారి పక్షంగా అపవాది క్రియలు, ప్రణాళికలు ఆ వ్యక్తిలో నెరవేరుటకు, అనగా దొంగిలించుటకు, చంపుటకు, నశింప చేయుటకు మన మాటలు ప్రేరణగా ఉండును.

***1యోహాను 4:4 చిన్నపిల్లాలారా మీరు దేవుని సంబంధులు మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.***

ఆశీర్వదించుట దేవుని మనస్సు వాస్తవానికి దేవుని స్వభావం. మనం ఆశ్చర్యపడునట్లు దేవుడు ఆశీర్వదించును. ఏదియు ఆయనను ఆపజాలదు మానవాళిని ఆశీర్వదించుట ఆయన తీర్మానం. యేసుకు అనేక మంది సహోదరులు, సహోదరీలు

ఉండాలని వాంచించు చున్నాడు. మానవాళిని ఆశీర్వదించుట దేవుని హృదయమై యుండగా మనం ఒకరికొకరు తన ప్రజలుగా ఆశీర్వదించుకోవాలని కోరుచున్నాడు.

యేసు నామములో మనం ఆశీర్వదించునప్పుడు పరిశుద్ధాత్ముడు దిగి వచ్చును. ఎందుకనగా పరలోకపు తండ్రి ఏమి చేయుచున్నాడో మనము అది చేయుచున్నాము. తండ్రి కోరుకున్న మాటనే మనం మాట్లాడుచున్నాము, ఈ వాస్తవం నిరంతరం నన్ను అబ్బురపరచును. నేను ఎవరినైనా ఆశీర్వదిస్తే పరిశుద్ధాత్ముడు ఏకీభవించును, పరిశు ద్ధాత్మ ఇతరులను స్పర్శించును, ప్రేమ విడుదల చేయును, పరిస్థితులు మారును. తరచు ప్రజలు నన్ను హత్తుకొని కన్నీటి పర్యంతమౌతు నా జీవితానికి ఎంతో అవసరమైన సమయోచితమైన శక్తివంతమైన మాట అని నన్ను ఎంతో బలపరిచెనని సాక్ష్యమిచ్చే వారు.

ఇక్కడ చాలా ప్రాముఖ్యమైన ఒక విషయం చెప్పాలి. దేవునితో మనకు ఉన్న సాన్నిహిత్యం ఆయన సన్నిధిలోనుండి ఆశీర్వాదం పలుకుచున్నాము. దేవునితో మనం సాన్నిహిత్యం కలిగియుండుట చాలా ప్రాముఖ్యం మన మాటలు ఆయన మాటలు అవి దేవునిచేత అభిషేకించబడినవై దేవుని ఉద్దేశ్యము నెరవేరుటకు శక్తిగలవై యుండును. మరిన్ని బలపరిచే మాటలు తెలుసు కుందాం.

## మన ఆత్మీయ అధికారం

పాత నిబంధన గ్రంథములో యాజకులు ప్రజల పక్షంగా విజ్ఞాపన చేసి ప్రజలకు వారిపై ఆశీర్వాదం ప్రకటించేవారు.

***సంఖ్యా 6:23-27** మీరు ఇశ్రాయేలీయులను ఈలాగు దీవింపవలెను. యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక ! యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించును గాక ! యెహోవా నీ మీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక. అట్లు వారు ఇశ్రాయేలీయుల మీద నా నామమును ఉచ్చరించుట వలన నేను వారిని ఆశీర్వదించెదను.*

**నూతన నిబంధన గ్రంథములో మనం 1పేతురు 2:9 అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును రాజులైన యాజక సమూహమును పరిశుద్ధ జనమును దేవునిసొత్తైన ప్రజలునైయున్నారు.**

**యేసుప్రకటన 1:6 మరియు తన ప్రధానత్వము నిలుపకొనుట తమ నివాస స్థలమును విడచి దేవదూతలను మహాదినము జరుగు తీర్పు వరకు కటికచీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి బద్రము చేసెను.**

కొంతకాలం క్రితం నౌమియా అనే ప్రాంతములో క్వింటోరా అనే స్థలమందు కూర్చుని ఒక ప్రార్థనా గుంపుకు వర్తమానం ఇచ్చుటకు వాక్యమును ధ్యానించుచున్నాను. దేవుడు నాతో ఈ రీతిగా మాట్లాడెను. నీవెవరివో నీకు తెలియదు అనే మాట విన్నాను. కొన్ని నెలల తరువాత మరియొక సందేశం విన్నాను, యేసు నీకు అనుగ్రహించిన అధికారం తెలుసుకుంటే నీవు ప్రపంచమును మార్చగలవు. ఈ రెండు వర్తమానాలు ఓ ప్రత్యేకమైన ప్రజల కొరకు ఇవ్వబడినవి. కాని ఆ తరువాత అవి నాకు కూడా అని గుర్తించ గలిగాను. క్రైస్తవ విశ్వాసులమైన మనకు సమస్యతో, వాధితో మనం ముఖాముఖిగా మాట్లాడితే అది దేవుని అడిగిన దానికంటే ప్రభావం కలిగియుండునని బాగుగా యెరుగుదుము మార్కు 11:23 ఏవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది

జరుగునని నమ్మినయెడల వాడు చెప్పునది జరుగునని నీతో నిశ్చయముగ చెప్పుచున్నాను.

మత్తయి 10:8 రోగులను స్వస్థపరుచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ట రోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి, ఉచితముగా ఇయ్యుడి.

ఇది అనుభవం అనేకుల అనుభం కూడా ఇదే నని గ్రహించుచున్నాను. యేసు నామములో రోగములు స్వస్థపరచబడును అనే మాట చెప్పునప్పుడు స్వస్థ పరచుట నా పని కాదు, నాకివ్వబడిన పని అని నేను ప్రగాఢంగా నమ్మే సత్యం, నేను అలా చేయాలి అని అర్ధం చేసుకున్నాను.

దేవుడు స్వస్థత పరచాలి అనుకుంటున్నప్పుడు, అది నీ ద్వారా చేయాలని ఆశించుచున్నాడు. దేవుడు విడుదల ఇవ్వాలని ఆశించుచున్నాడు, అది నీ ద్వారా ఇవ్వాలని ఆశించుచున్నాడు. దేవుడు ఆశీర్వదించాలని ఆశించుచున్నాడు. అది నీ ద్వారా ఇవ్వాలని ఆశించుచున్నాడు. దేవా నన్ను దీవించు అని ప్రభువును అడగవచ్చు లేదా యేసు నామములో నీవు ఆశీర్వాదము పలుకవచ్చు.

కొన్ని సంవత్సరాల క్రితం, వేకువనే కొంత సమయం కేటాయించి నా వ్యాపారమును ఆశీర్వదించాలని ఆశించాను. దేవా కోల్మర్ బ్రంటన్ ను ఆశీర్వదించు అని పలికినప్పుడు ఎంతో నిస్పృహ కలిగింది. అప్పుడు కొంత బిడియముగా దేవా కోల్మర్ బ్రంటన్ ను ఆశీర్వదించు అనే ప్రార్ధన నుండి కోల్మర్ బ్రంటన్ ను తండ్రి కుమారా పరిశుద్దాత్ముని నామములో నిన్ను ఆశీర్వదించుచున్నాను. ఆక్లాండ్‌లో నిన్ను ఆశీర్వదించుచున్నాను. వెల్లింగ్‌టన్‌లో ఆశీర్వదించుచున్నాను. ఈ పరిసర ప్రాంతముల అన్నిటిలో ఆశీర్వదించుచున్నాను. నీ పనిని, నీ ఇంటిని ఆశీర్వదించుచున్నాను. ఈ స్థలములో దేవుని రాజ్యము నిలుచును, పరిశుద్ధాత్ముడా రమ్ము నిన్ను ఆహ్వానించుచున్నాను. ప్రేమ సంతోషం, సమాధానం, మంచితనం, విశ్వాసం, నియంత్రణ, ఐక్యత యేసు నామములో ప్రకటించుచున్నాను. నా ఖాతాదారులందరికి సహాయపడే ఆలోచనలు విడుదల చేస్తున్నాను. ఈ లోకము నాకొరకు శ్రేష్టమైన వాటిగా మారును. ఉద్యోగ, వ్యాపార పరిస్థితులలో దేవుని కృప, శ్రేష్ఠమైన వ్యాపారం

యేసు నామములో కలుగునని దీవించాను. ఆత్మ నడిపింపు ద్వారా ఒక శిలువ చిహ్నాన్ని ద్వారబంధము దగ్గర ఉంచి యేసు రక్తమును భద్రతగా వ్యాపారంపై ప్రకటించాను.

దేవా కోల్మర్ బ్రంటన్ ఆశీర్వదించండి అను నా ప్రార్ధన తండ్రి కుమారా పరిశుద్ధాత్మ నామములో ఆశీర్వాదము నా మీద ప్రకటించుకొనుటకు ప్రారంభించిన తరువాత దేవుని అభిషేకం నాకు కలిగింది. దేవుడు దానియందు సంతోషించునట్లు నేను దృవీకరించుకొన్నాను. ఇదే నా కుమారుడా నీవు చేయవలసినది నీవు పొందియున్నావు అని ప్రభువు మాట్లాడినట్లుగా అనిపించినది. అనేక వందల సార్లు ఈ రీతిగా చేసిన ప్రతిసారి ప్రభువు ఆనందించునట్లు కనుగొన్నాను. దాని ఫలితంగా నా కార్యాలములో వాతావరణం మారిపోయింది. ఎంతగా మారిందంటే అందరూ ఆ మర్పును గురించి మాట్లానుకునేంతగా పరిస్థితులు ఇంతకు ముందుకంటే ఎంతో వ్యత్యాసముగా ఉన్నవో గ్రహించి ఆశ్చర్యపోయాను. ఎంత అద్భుతం ! ఆశీర్వాదం మన ప్రపంచమును మార్చును. అయితే నేను అక్కడ ఆగిపోలేదు, ఇంకా కార్యాలయమునకు ఎవరూ రాక ఖాళీగా ఉన్న సమయంలోనే ఎవరికి ఇంకా పనిలో జ్ఞానం కావాలో వారి కుర్చీ దగ్గరకు వెళ్లి చేతులు ఉంచి ఆశీర్వదించేవాడిని, నాలో అభిషేకం కుర్చీలోకి, అందులో కూర్చున్న వారిపైకి దిగి వచ్చునని విశ్వాసంతో ఆలాగు చేసితిని. అపో 19:12 ప్రజలకు ఏమయినా ప్రత్యేకమైన అవసరతలు ఉన్నట్లుగా నాకు తెలిస్తే వారిని ఈ రీతిగా ఆశీర్వదించే వాడని.

దేవుని దూషించుట అలవాటుగా ఉన్న ఒక వ్యక్తి నాకు జ్ఞాపకం, దేవుని నామమును వ్యర్ధముగా ఉచ్చరించేవాడు అయితే ఓ ఉదయం అతని కుర్చీ దగ్గరకు వెళ్లి నా చేతులుంచి దేవదూషణ చేసే ఆత్మను యేసు నామములో బంధించాను. అనేక పర్యాయాలు అలా చేయవలసి వచ్చింది. కొన్ని దినాలకు దేవదూషణ చేసే అతని మాటల వెనుక ఉన్న దురాత్మ అతనిలో నుండి వెళ్లిపోయింది. మరియొక వ్యక్తి నా దగ్గరకు ప్రార్ధనా సహాయం కొరకు వచ్చినట్లు జ్ఞాపకం అతడు పనిచేసే చోటునుండి ప్రభువు అతనిని తొలగించాలని కోరుకున్నాడు. దానికి కారణం అక్కడ ఉన్నవారంతా

దేవదూషణ చేయుచున్న వారే అయితే ఈ సమస్యను వేరే దృక్పదంతో  చూసాను. నేను చేసినట్లుగా తాను పనిచేయుచున్న కార్యాలయమును వాతావరణమును మార్చాలని ఆశీర్వదించాను. మన ప్రపంచమును మనం మార్చగలం.

దేవుడు మానవాళిని ఆశీర్వదించాలని ఆశించాడు, అంతకంటే ప్రాముఖ్యంగా ఆయన పిల్లలు  మానవాళికి ఆశీర్వాదకరముగా ఉండాలని మనం అట్టి ఆత్మసంబంధమైన అధికారం కలగాలని నేను దృక్పదం ఏర్పరచుకున్నాను. ఆయన విమోచన కార్యములో మానవాళి పాలి భాగస్తులు కావాలని మన పరలోకపు తండ్రి ఆశ. మానవాళికి స్వస్థత విడుదల కలిగించుట మాత్రమే కాక మాట ద్వారా కూడా మానవాళిని ఆశీర్వదించవచ్చు. ప్రపంచమును ఆశీర్వదించుటకు దేవుడు ఏర్పరచుకున్న ప్రజలు మనమే, ఎంత భాగ్యము, ఎంత బాధ్యత !

నా మట్టుకు ఆశీర్వాదమంటే ప్రేమతో ఉద్దేశ్యపూర్వకంగా అధికారంతో, శక్తితో పరిశుద్ధాత్మ నింపుదలతో ప్రజలపైకి వారి పరిస్థితుల పైకి దేవుని ఉద్దేశ్యాలను ప్రకటించుట. సూక్ష్మంగా చెప్పాలంటే ఆశీర్వాదమంటే ప్రజలపై పరిస్థితులపై దేవుడు కలిగియున్న ఉద్దేశ్యాలను ప్రకటించటమే, దేవుని ఉద్దేశ్యాలు మనం ప్రకటించినప్పుడు మనం ఉన్న పరిస్థితిల నుండి ప్రభువు కోరుకునే స్థితికి మన పరిస్థితులు మారుటకు దైవ సామర్థ్యమును విడుదల చేయుట అని భావించాలి. ఆశీర్వదించుచున్నాము గనుక మనం ఆశీర్వంచబడుచున్నామని జ్ఞాపకం చేసుకోవాలి.

# రెండవ భాగం

## ఎలా చేయాలి ?

# ఎలా చేయాలి

## ప్రాముఖ్యమైన నియమాలు

శుద్ధమైన నోరు కలిగిన జీవన విధానం ఏర్పరచుకోవాలి

***యాకోబు 3:10 ఒక్క నోటనుండియే ఆశీర్వచనమును శాపవచనమును బయలు వెళ్లును.***

***యిర్మీయా 15:9 ఆమె ప్రాణము విడచి యున్నది. ప్రగటి వేళనే ఆమెకు ప్రొద్దుగ్రుంకి యున్నది. ఆమె సిగ్గుపడి అవమానము నొందియున్నది. వారిలో శేషించిన వారిని తమ శత్రువుల యెదుట కత్తిపాలు చేసెదను. ఇది యెహోవా వాక్కు***
దేవుని ఉద్దేశ్యాలను ప్రజలపై ప్రకటించాలని ఆశించినప్పుడు వ్యర్థమైనవి అంతకంటే హీనమైన మాటలు మాట్లాడటం మానుకోవాలి.

***"ఏం మాట్లాడలో పరిశుద్ధాత్మను అడగండి"***

ఆరాధన ద్వారా పరిశుద్ధాత్మ భాషలు మాట్లాడుట ద్వారా మన ఆత్మలను పురికొల్పండి. నీవు ఆశీర్వదించాలనుకునే వ్యక్తి తండ్రిప్రేమను స్పృశించేలాగున పరిశుద్ధాత్ముని సహాయం అడగండి ఈలాగు ప్రార్ధించండి. తండ్రి ఈ వ్యక్తిని ఆశీర్వదించే మాటను నాకివ్వండి నీవు ఏం చెప్పాలనుకుంటున్నావో ఈ వ్యక్తిని ఎలాగు ప్రోత్సహించి ఆదరించగలనో అని అడగండి.

***"విజ్ఞాపన కన్నా ఆశీర్వాదం భిన్నమైనది"***

ఆశీర్వచనం పలుకుట చాలామందికి చాలా కష్టంగా ఉంటుంది. దానికి ప్రతిగా వారు ఆశీర్వాదం కొరకు విజ్ఞాపన ప్రార్ధన చేస్తారు. ఇది మంచిపనే అయినప్పటికి ఆశీర్వాదం ప్రకటించుట కూడా ప్రార్ధనే అని గుర్తించాలి ఈ వ్యత్యాసాలను గమనించుట చాలా ప్రాముఖ్యం ఆశీర్వాదం ప్రకటించుట ప్రార్ధన విజ్ఞాపనకు ప్రత్యామ్నాయం కాదు. వాటితో కలసి చేయవలసినవని అవి రెండు కలిసే ఉండును.

ది గ్రేస్ అవుట్‌పోరింగ్ అనే పుస్తకాన్ని వ్రాసిన గ్రంథకర్తలు రాయ్ గుడ్‌విన్, డేవ్ రాబర్ట్స్ ఈ పుస్తకంలో చక్కగా వివరించారు. మనం ఆశీర్వదించినప్పుడు వారి

కన్నులలోకి చూస్తాము, వారితో నేరుగా మాట్లాడతాము. ఉదా॥ దేవుని పేరట నిన్ను ఆశీర్వదించుచున్నాను. దేవుని కృప నీపై నిలుచును, తండ్రి ప్రేమ నీ చుట్టూ ఆవరించును, నింపును, నీయందు ఆనందించును, నిన్ను అంగీకరించును అని నీవు తెలుసుకుందువు. ఇక్కడ వ్యక్తిగతంగా మాట్లాడుట గమనించండి నేను నీకు క్రీస్తు నామములో ఆశీర్వాదము ప్రకటించుచున్నాను. ఆశీర్వాదము కొరకు నేను ప్రార్ధన చేయలేదు. కాని ఆశీర్వాదము ప్రకటించియున్నాను. క్రీస్తు అనుగ్రహించిన అధికారముతో ఆశీర్వాదము ప్రకటించినప్పుడు దేవుడు వచ్చి వారిని ఆశీర్వదించును.

## తీర్పు తీర్చకుడి :

ఒకరు ఆశీర్వాదమునకు అర్హులా కాదా అని ఆలోచించవద్దు నిజమైన ఆశీర్వాదం ఎవ్వరిమీదనైనను వారి పరిస్థితులపై నైనా మనం పలికినప్పుడు వారిని మనం దేవుడు చూచుచున్నట్లుగా తెలుసుకోవాలి, వారు ఇప్పుడు ఎలా ఉన్నారో అనేదానికంటే వారు ఎలా ఉండాలో అనేదానిపై ప్రభువు దృష్టించును. ఉదా॥ గిద్యోనును దేవుడు పరాక్రమముగల బలాఢ్యుడా (న్యాయధి 6:12) ఆ పిలుపు పిలిచినప్పుడు గిద్యోను ఎలా ఉన్నాడు ? యేసు పేతురును బండ అని చెప్పారు. (మత్తయి 16:18) ఇంకా ముందుకు చదివితే ***రోమా 4:17 తాము విశ్వసించిన దేవుని యెదుట అనగా మృతులను సజీవులునుగా చేయువాడును. లేనివాటిని ఉన్నట్లుగానే పిలుచువాడనై దేవుని యెదుట అతడు మనందరికి తండ్రియైయున్నాడు.***

మనకు ఈ సత్యం అర్ధమైతే ఇతరులు ఆశీర్వాదమునకు అర్హులా కాదా అని తీర్పు తీర్చే ఆలోచనలు మనలోనుండి తోలగిపోవును. ఎంత తక్కువ అర్హులైతే అంత ఆశీర్వాదము వారికి అంత అవసరం. అర్హత లేని వారిని ఆశీర్వదించిన వారికి గొప్ప దీవెనలు కలుగును.

## మాదిరికరమైన వారిగా :

ఫ్రెడ్ అను పేరుగల వ్యక్తి త్రాగుడు అనే వ్యసనముతో సమస్యలో ఉన్నాడు. ఆ విషయమై ఫ్రెడ్ భార్య ఎంతో విచారంగా ఉండేది. అందుకే ఈమే ఈరీతిగా

ప్రార్థిస్తుంది. దేవా ఫ్రెడ్‌ను ఆశీర్వదించు త్రాగుడు వ్యసనమును విడిపించి నా మాట వినులాగ చేయండి. అయితే ఆమె ప్రార్థించిన విధానం కంటే నేను చెప్పే విధంగా చేయుట ఎంతో శక్తివంతంగా ఉండును. ఫ్రెడ్ యేసునామములో నిన్ను ఆశీర్వదించుచున్నాను. దేవుని ప్రణాళికలు నీలో నెరవేరును గాక ! దేవుడు కోరుకునే వ్యక్తిగా భర్తగా నీవుందువు త్రాగుడు అను వ్యసనము నుండి నీకు విడుదల ప్రకటిస్తు దేవుని సమాధానముతో నిన్ను ఆశీర్వదించుచున్నాను.

మొదట ఆమె చేసిన ప్రార్థన సమస్యను దేవునికి అప్పగించినట్లుంది. దీనికి ఏ ప్రయాస అక్కర్లేదు ఇది ఒక విధంగా సోమరితనం అంతేకాదు అది తీర్పు తీర్చునదిగా స్వనీతి పరునిగా కేవలం ఫ్రెడ్ పాపముల మీదనే దృష్టి పెట్టినట్లుగా ఉ ంది. రెండవదిగా నేను చెప్పినట్లు ప్రార్థించుటకు ఎంతో ప్రేమ ఆలోచన అవసరం తీర్పుతీర్చునట్లు కాక తన ప్రస్తుత పరిస్థితిపై దృష్టించక ఫ్రెడ్ సామర్థ్యం గుర్తించేలాగా ఉంటుంది. ఈమధ్యనే ఒక వ్యక్తి చెప్పగా విన్నాను అపవాదికి మనందరి పేర్లు తెలిసినా మన పేర్లతో కాక మన పాపములతో పిలుస్తుంది. అయితే దేవుడు మన పాపములతో కాక మనలో ఉన్న సామర్థ్యంతో పిలుస్తారు. నేను చెప్పిన రెండవ ఆశీర్వాదము దేవుని ప్రణాళికలు ఉద్దేశ్యాలు నెరవేర్చును. ఇది విమోచించే దేవుని మనస్సు తెలియచేయుచున్నది. దేవుడు ఫ్రెడ్‌ను ప్రేమించుచున్నాడని జ్ఞాపకం చేసుకొనుడి.

# వివిధ పరిస్థితులు మనం ఎదుర్కోవచ్చు

నేను ఆశీర్వాదమునకు విద్యార్థిని. ఎలా ఆశీర్వదించాలో నాకు తెలియదు. ఈ విషయం తెలుసుకునే సహాయం నాకు దొరకలేదు. మనకు వివిధ రకాల సమస్యలు వచ్చునని త్వరగా గ్రహించగలిగాము. కావున మీరు అనుసరించుటకు కొన్ని సూచనలు మీకు చెప్పాలని ఆశించుచున్నాను. నీ విపత్కర పరిస్థితులలో వీటిని ఆచరించవచ్చు. పరిశుద్ధాత్ముడు నీవు నమ్మిన వాటిని పలుకుటకు సహాయము చేయును. ఇది చేయుటకు చాలా అభ్యాసనము కావలెను. అయితే తప్పక నీకు ఉపయోగపడెను.

## నిన్ను శపించువారిని ధూషించిన వారిని ఆశీర్వదించుట :

కొన్ని సంవత్సరాల క్రితం డెబోరా తన ఉద్యోగం నుండి పదవీ విరమణ చేసిన తరువాత నాకు వీడ్కోలు చెప్పుటకు మా ఇంటికి వచ్చెను. ఆమె విశ్వాసాలు నవీన కాలమునకు తగినట్లుగా ఉన్నవి. ఆమెతో మాట్లాడుతున్నప్పుడు నేను ఇంతకు ముందు పనిచేసిన రెండు కంపెనీలు విడిచిన స్థలాలు అన్ని నష్టపోయినవి. అనేక సంవత్సరాలుగా క్రైస్తవరాలుగా ఉన్నను, శాపమే నన్ను వెంబడించినదని ఆమె తెలిపింది, కొన్ని క్షణాలు భయంతో ఉండిపోయా కాని నా మనస్సు ఆమె చెప్పినవి అంగీకరించలేదు, అలాగని ఆమెను ఆశీర్వదించుటకు ముందుకు వెళ్ళలేదు. ఆమె అనుమతి తీసుకుని నా మనస్సులో ఉన్నది ప్రార్థించాను.

డెబోరా నీపై ఉన్న దురాత్మ మాంత్రిక శక్తులను బంధిస్తున్నాను. యేసు నామములో ఆశీర్వదించుచున్నాను. దేవుని మంచి తనమును నీపై ప్రకటించుచున్నాను. దేవుని ఉద్దేశ్యములు నీలో నెరవేరునుగాక, నీ తలాంతులను ఆశీర్వదించుచున్నాను. భవిష్యత్తులో నీ ఉద్యోగం చేయు స్థలమును యజమానుని దీవించి దేవునికి మహిమ తెచ్చును గాక ! యేసు నామములో దేవుని ఉద్దేశ్యం నెరవేర్చే వ్యక్తిగా నిన్ను చేయును గాక !

**నిన్ను తృణీకరించువారిని బాధించువారిని ఆశీర్వదించుట :**

తన భర్తతో యడబాటు కలిగిన ఒక స్త్రీ ఎంతో ఆర్థికంగా, మానసికంగా కృంగిపోయిన ఆమె కొరకు ప్రార్థించవలసి వచ్చెను. ఆమెతో నేను నీ భర్తను క్షమించగలవా అని అడిగాను, అది చాలా కష్టం అయితే ఆమె క్షమించింది. అప్పుడు నీ భర్తను ఆశీర్వదించమని కోరాను. ఆమాటకు ఆమె నిర్ఘాంతపోయెను. కాని ఆలాగు చేయుటకు ఇష్టపడెను. ఆమె భర్త అక్కడ లేకపోయినా ఈ ప్రార్థన ఆమెతో చెప్పించాను. నా భర్తనైన నిన్ను ఆశీర్వదించుచున్నాను. మన వివాహము జీవం కలిగి ఫలియించును, నీవు దేవుడు కోరుకునే వ్యక్తిగా ఆయన ఉద్దేశ్యం నెరవేర్చు వ్యక్తిగా నీవు ఉందువుగాక ! దేవుని కృప అనుగ్రహము నీతో యేసు నామములో ఉ ండును గాక ! ఆమెన్

ప్రార్థిస్తూ దీవిస్తున్నప్పుడు ప్రారంభములో చాలా ఇబ్బంది కరముగా అనిపించింది. అయితే ఆలాగు దీవించినప్పుడు దేవుని హృదయాన్ని పట్టుకుంది. దేవుని అభిషేకం ఆమె పైకి వచ్చింది. నేను ఆమె కలసి కన్నీటితో ప్రార్థించాం పరిశుద్ధాత్ముడు మమ్మల్ని సందించెను. తన భర్తతో కూడా పరిశుద్ధాత్ముడు కార్యం జరిగించునని విశ్వసించాను. దేవుని మార్గాలు మన మార్గాలు వంటివి కావు, ప్రతికూల పరిస్థితుల మధ్య ఆశీర్వదించుటకు ఎంతో ధైర్యము కావాలి, ఇది క్రీస్తును పోలిన జీవన విధానం అర్హతలేని వారిని ఆశీర్వదించుట దేవుని మనస్సు దేవుని ప్రత్యేకత. యేసుతో శిలువ వేయబడిన దొంగను చూడండి లేదా వ్యభిచారనేరముతో పట్టబడిన స్త్రీని చూడండి యేసు వారినుద్దేశించి ఏమి మాట్లాడెనో ! మరి మన సంగతి ఏంటి ?

ఆశీర్వాదం లోకానుసారమైనది కాదు క్లిష్టసమయాలలో శ్రమలు కలిగిన వారు సాధారణముగా ఆశీర్వాదము కలుగుతుందని భావించరు, అయితే ఆశీర్వదించిన వారు ఆశీర్వదించబడిన వారు ఇరువురు స్వస్థత నొందుదురు. ఇది దేవుని విధానం, నీకు బాధ కలిగించి నీవు జీవించు దినములు కొద్దివిగా అయినట్లు నీలో ఉండే వ్యతిరేకత పగ, తిరుగుబాటు అను లక్షణములు నీలోనుండి

తొలగిపోవును.

ఈ మధ్యనే నాకు డెన్నిస్ నుండి ఒక ఈ–మెయిల్ వచ్చినది. దాని సారాంశం ఈ క్రింది విధంగా ఉంది.

మూడు నెలల క్రితం డెన్నిస్ తన సహోదరునితో ఫోన్‌లో మాట్లాడుచుండెను. నా సహోదరుడు వేరొక పట్టణములో ఉండుటను బట్టి నేను అతనితో ఎక్కువగా మాట్లాడేదానిని కాదు. మేము స్నేహపూర్వకముగా మాటలు ముగించిన తరువాత నా సహోదరునితో నీవు నీ భార్య కలసి చేస్తున్న వ్యాపారముపై ఆశీర్వచనము పలకాలని నా ఆశను అతనికి తెలియచేసాను. అయితే అతడు దానికి సానుకులంగా స్పందించలేదు. నాతో చాలా కోపంగా మాట్లాడాడు. ఆ మాటలు నన్నెంతో గాయపరిచాయి. మా సంబంధం శాశ్వతంగా అక్కడితో ముగిసిపోయిందని అనుకున్నాను. ఆ సంఘటన జరిగిన కొన్ని రోజుల తరువాత యధావిధిగా నా జీవితం కొనసాగుతోంది. నా సహోదరుని వ్యాపారము ఆశీర్వదించాలని ఆశించి ఆశీర్వాదము ప్రకటించాను. ఆలాగు ప్రతిరోజు ముమ్మారు ఆశీర్వాదం ప్రకటిస్తున్నాను. మూడు నెలల తరువాత క్రిస్మస్ కు ముందురోజు నా సహోదరుడు నాకు ఫోన్ చేసాడు, ఇంతకుముందు ఏ గొడవా జరగలేదనట్లు మాట్లాడెను. మా మధ్య ఏవిధమైన వ్యతిరేకతలు రాలేదు. ఆశీర్వాదము యొక్క అద్భుతశక్తి మన స్వాధీనంలో లేని పరిస్థితులను కూడా మార్చును. దేవునికి స్తోత్రం.

**నిన్ను రెచ్చగొట్టేవారిని ఆశీర్వదించుట :**

ఎవరైనా మనలను మోసం చేసి స్వార్ధపరులుగా ఉంటూ మనలను కించపరుస్తూ ఉంటే ఆ అనుభవాలు మనలను కృంగచేస్తాయి. అనేక సార్లు ఈ పరిస్థితులు ఉత్పన్నమౌతుంటాయి. కొన్ని సార్లు అవిశ్వాసులుగా మన మనస్సులో మాటలు బయటకు వస్తాయి. ఇలా మనం మాట్లాడినప్పుడు దేవునిచేత సృజించబడిన, ప్రేమించబడిన మనుష్యుని శపించుచున్నాము. అలాంటి వ్యక్తులను దేవుడే కాపాడును. ఈ సారి ట్రాఫిక్‌లో ఎవరైనా డ్రైవర్ ద్వారా ఈ పరిస్థితులు ఎదురైతే వాని మీద కోపపడుటకన్నా వారిపై ఆశీర్వవచనం పలకండి. నేను నిలువబడిన

వరుసలో నన్ను మోసగించి ముందుకు వెళ్లిన వ్యక్తిపై కూడా దేవుని ప్రేమను ప్రకటిస్తాను. దేవా నీ మంచితనం నీ ఉద్దేశ్యములు అతనిలో రావాలని ఆశీర్వాదము విడుదల చేస్తాను. ఈ యవ్వనస్తుని చూచి అతని సామర్థ్యమును దీవించమని చెప్తాను. అతడు క్షేమము కలిగి, గృహము చేరి, అతని కుటుంబంతో కలసి ఆనందించును గాక అని యేసు నామములో ఆశీర్వదిస్తాను.

తండ్రి యేసు నామములో ఈ కారు నడుపుచున్న ఈ డ్రైవరును ఆశీర్వదించి నీ ప్రేమతో అతని సంధించమని చెప్పాలి. నాపుస్తకం చదువుచున్న ఒక వ్యక్తి ఈ సంగతి కనుగొనెను. ఆలాగు చేసిన ఆ వ్యక్తి తనతో ఎంతో మార్పు కలిగించిదని తెలిపెను. నన్ను చిరాకు పెట్టిన వారిని ఆశీర్వదించెదను, దానికి ప్రతిఫలముగా ఏదియు ఆశించను **– జూలియన్**

నాకు స్నేహితుడైన జాన్ అనే వ్యక్తి తన కుటుంబంలో కలిగిన వివాదం కొరకు ప్రార్థించుటకు నన్ను ఆహ్వానించెను. ఆ వివాదం పెద్దదై సమస్య జఠిలంగా మారిన పరిస్థితులలో నేను ప్రార్థించుట కన్నా వారి మీద ఆశీర్వాదము ప్రకటించితిని, మరియొక సందర్భములో వారి (ఆస్తి) స్వాస్థ్యముల విషయమై వివాదాలు జరుగుచున్నప్పుడు యేసు నామములో నేను ఆశీర్వాదము ప్రకటించాను. విభేదాలు, అనైక్యత, పగ వీటన్నిటిని బంధించాను. న్యాయము, సమాధానము, సఖ్యత ప్రకటించాను. మా స్వంత ఆలోచనలు, తలంపులు విడచి ఆ పరిస్థితిలో దేవుని ఉద్దేశ్యం ఏమైయున్నదో అది వారి మధ్య నెరవేరాలని దేవుడు ఆ క్రియ చేయాలని యేసు నామములో అడిగాను. కొన్ని రోజులలోనే ఆ విబేధాలు సమసిపోయి సానుకూలమైన పరిష్కారం లభించింది.

**పాస్టర్ డారిన్ ఆల్సన్, ఆరిగన్ నజరెన్ చర్చ్** నా పుస్తకం చదివిన తరువాత ఇతరులను ఆశీర్వదించుటలో కలిగిన మేలును గమనించారు. ఆశీర్వచనపు ప్రార్థనలు మనం చేయుటకు పూనుకుంటే తన అపారమైన ప్రేమతో వారిపై దేవుడు వాటిని విడుదల చేయుటకు సిద్ధ మనస్కుడై ఉండును. ఆశీర్వాదం మన ప్రపంచమును మార్చును. అని పలికిన ఈ మాటలను ఎంతో ప్రేమిస్తాను.

# శపించుటకు బదులుగా మనలను ఆశీర్వదించుకొనుట

**శాపమును గుర్తించి వాటిని విరుగగొట్టుట :**

నేను **అంధ:హీనుడను,** మూగవాడిని, మాటమాంధ్యము గలవాడిని నిరుపయోగమైన వాడిని నేను పాపిని దేవుడు నన్ను ఎప్పటికి వాడుకొనడు అనే ఆలోచనలు సాధారణంగా మనకి అపవాది మనలను గురించి అసత్యములను చెప్పి మనలను నమ్మించే ప్రయత్నం చేయును. నా స్నేహితుడొకడు ఎప్పుడు ఇలాంటి మాటలు మాట్లాడేవాడు ఆ మాటలు నాలో ఎంతో విచారాన్ని నింపేవి, నీ జీవితం నశించింది నీవేమి సాధించలేవు ఏమంచి చేయలేవు అలాంటి మాటలు ఎవరైనా పలికినప్పుడు ఆ శాపములు అంగీకరించవద్దు, మరలా వాటిని తిరిగి చెప్పవద్దు.

ఓసారి ఓ ప్రార్ధనా గుంపుకు వెళ్లగా ఒక స్త్రీ నేనేమి విలువ లేని దానను అనుకొనుచు కృంగిపోతు ఆ ప్రార్ధనా కూడికకు వచ్చెను. ప్రార్ధించే సమయంలో నేను మూగ వ్యక్తిని అని తెలిపింది. నీవు మూగవ్యక్తివని మొదట నీకు చెప్పినది ఎవరు అని నేను అడుగగా ఆమె నా తల్లిదండ్రులు అని బదులిచ్చెను. ఎంత విచారం, ఇది ఎంతో సాధారణం కూడా. ఆమెతో ఈ మాటలు నీవు పలకాలని చెప్పెను. యేసు నామములో నా తల్లిదండ్రులను క్షమించుచున్నాను. నాపై నా తల్లిదండ్రులు పలికిన శాప వచనాలు విరుగగొట్టుచున్నాను. నేను క్రీస్తు యేసు మనస్సు కలిగియున్నాను. నేను తెలివిగల దానను. అయోగ్యులము తృణీకరించబడిన వారము అనే తలంపులు రానివ్వకూడదు. అప్పుడు ఆమెను నేను నీవు దేవునిచేత రాణీగా చేయబడుదువని ఆశీర్వదించాను. దేవునికి ఆమె విలువగలదని ఇతరులను ఆశీర్వదించుటకు ఆమెను వాడుకొనునని ఇతరులను బాధలనుండి, బావోద్వేగాల నుండి విడిపించి నిరీక్షణ కలిగించే వ్యక్తిగా ఆమెను వాడుకొనునట్లు ఆమెపై ఆశీర్వాదము ప్రకటించాను. నెమ్మదిగా ఆశీర్వాదము ఆమె పొందుకున్నది. ఆమె ప్రకాశించటం ప్రారంభించెను. ఆ తరువాత వారంలో ఎంతో దీవెన పొందెనని గ్రహించెను. మనం ప్రపంచమును మార్చగలం ఎవ్వరు ఇలా చేసిన దేవుడు మానవుల పట్ల ఉద్దేశ్యాలను చూడగలం వాటినే మనం వారిమీదకు ప్రకటించాలి.

మరియొక ఉదాహరణ మీకు తెలియచేస్తాను. కడుపునొప్పితో బాదపడుచున్న ఒక స్త్రీ కొరకు ప్రార్ధించాను. నేను ప్రార్ధించిన పిదప **పరిశుద్ధాత్ముడు** ఆమెపై

కుమ్మరించబడి ఆమెలో ఉన్న దురాత్మలు వదలిపోయెను. కొన్ని దినముల తరువాత మరల ఆమెకు కడుపునొప్పి ప్రారంభమైనది, ఎందుకిలా జరిగిందని ఆమె ప్రభువును అడిగెను. అలా అడుగుచున్నప్పుడు పరిశుద్ధాత్ముడు ఆమెకు ఒక సంఘటన జ్ఞాపకం చేసెను. కొన్ని రోజుల క్రితం ఆమెతో క్యాంపులో ఉన్న వ్యక్తి కూర సరిగా వండటం లేదు, అందరికి జబ్బు చేస్తుంది అని ఆమె పలికిన మాట జ్ఞాపకం లోనికి తేబడింది. అప్పుడు నేను కొన్ని రోజుల వరకు జబ్బు పడకూడదని బదులిచ్చాను. ఆ తరువాత వచ్చినా పర్వాలేదని అన్నాను. ఆ నిర్లక్ష్యపు మాటల యొక్క శక్తి ఆమె బంధించవలసి ఉంది. ఆలాగు బంధించినప్పుడు మరలా ఆమె స్వస్థతనొందెను.

## ఒకని నోటిని ఆశీర్వదించుట

***యిర్మీయా 15:19 కాబట్టి యెహోవా ఈలాగు సెలవిచ్చెను. నీవు నాతట్టు తిరిగిన యెడల నీవు నా సన్నిధిని నిలుచునట్లు నేను నిన్ను తిరిగి రప్పింతును. ఏవి నీచములో ఏవి ఘనములో నీవు గుర్తుపట్టిన యెడల నీవు నా నోటి వలె ఉందువు. వీరు నీ తట్టు తిరుగవలెను. గాని నీవు వారి తట్టునకు తిరుగకూడదు.***

యేసు చేసిన అనేక అద్భుతాలు ఆయన మాట పలుకుగా జరిగినవే ఉదా॥ యోహాను 4:50 యోహాను 4:50 యేసు నీవు వెళ్లుము నీ కుమారుడు బ్రతికి యున్నాడని అతనితో చెప్పగా ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన మాట నమ్మి వెళ్లిపోయెను.

అందుకే నా నోటిని ఆశీర్వదించి నా నోట వెంట వచ్చు ప్రతి మాటను కాపాడుకుంటాను. నేను నా భార్య నౌమియా పట్టణంలో ఒక హోటల్‌లో బసచేసాము. రాత్రంతా ఒక చిన్నపిల్ల ఏడ్వడం విన్నాను, కొన్ని రాత్రులైన తరువాత ఆ ఏడుస్తున్న బిడ్డ యొక్క తల్లి దగ్గరకు వెళ్లి ఎందుకు బిడ్డ ఏడ్చుచున్నదని అడిగాను. అందుకు ఆ తల్లి ఏమో తెలియదు వైద్యులు వైద్యం చేస్తున్నారు. ఎన్నో మందులు ఇస్తున్నారు కాని స్వస్థత కలగడం లేదు. అప్పుడు నా భార్య ఆ బిడ్డ కొరకు ప్రార్థిస్తానని కోరింది ఆ తల్లి సందేహించినప్పటికి అంగీకరించింది. నేను వెంటనే విశ్వాసముతో నాకు వచ్చిన కొద్దిగా ఫ్రెంచి భాషలోనే ప్రార్థించాను. ఆ రాత్రి ఆ బిడ్డ ఏమాత్రం ఏడ్వకుండా

చాలా చక్కగా విశ్రాంతి పొందెను.

**ఒకరి మనస్సును ఆశీర్వదించుట :**

నా మనస్సును ఆశీర్వదించుచున్నాను. నేను క్రీస్తు యేసు మనస్సు కలిగియున్నాను. కావున నేను ఆయన ఆలోచనలు కలిగి యుంటాను. నా మనస్సు పరిశుద్ధాత్మ దేవుడు నాలో నివశించే పరిశుద్ధ స్థలంగా ఉండాలి. ఎప్పటికప్పుడు నా మనస్సు ఆయన జ్ఞానవాక్కు, జ్ఞానము ప్రత్యక్షత పొందుకోవాలి. నా తలంపులు పరిశుద్ధమైనవిగా ఉండుటకు ఎంతో ప్రయాస పడేవాడిని, అది నాకెంతో సహాయపడెను. నా ఊహలను కూడా ఆశీర్వదించాను. నా ఊహలు మంచికొరకై తప్ప చెడుకు వినియోగించబడకూడదని ఆశ కలిగి యున్నాను. కొన్ని సార్లు మనస్సు ఇష్టపడని చోట్లకు ప్రయాణమయ్యేది. మరియొక రోజు నా ఊహల విషయంలో ఎంతో ఇబ్బందిగా ఉండేది. అది అన్ని రకాలైన ఊహలు కలిగియుండేది. ఆలాగు వెళ్లుటకు నాకు ఇష్టమయ్యేది కాదు. ఆ ఉద్దేశ్యమును బట్టి దేవుడు ఎంతో ఆనందించెను. అప్పుడు దేవుడు నా ఊహలలో దేవుని అద్భుత కార్యములు జరుగునట్లు ఊహించుకొనుటకు ప్రేరేపణ కలిగెను. అవి నేను చేస్తున్నట్లు ఊహించుకోవాలని ప్రేరేపించ బడ్డాను. చెడు ఊహలు కలిగియుండుటకంటే ఏదో మంచి కార్యము చేయుచున్నట్లు ఊహించుకున్నప్పుడు ఎంతో ఉత్సాహాన్ని పొందాను. (ఫిలిప్పి 4:8) పరిశుద్ధత కొరకు కలిగిన గురి సాధించుటలో నీ మనస్సు నీ తలంపులను ఆశీర్వదించుకొనుట ఎంతో సహాయపడును.

నా ఆలోచన విధానాలు ఓడిపోయినట్లు అనిపించి ఎంతో కృంగిపోయాను. ఆ సమయంలో ఒక పాత పాట యొక్క మాటలు నాలో వినిపించాయి. నా హృదయంలో ఉన్న దేవా నీ దర్శనము నాకు కావాలి అవే నన్ను అన్నిటినుండి రక్షిస్తుంది. రాత్రి, పగలు అవే మంచి ఆలోచనలు ఇచ్చును. నిద్రించిన మేల్కొన్న నీ సన్నిధే నా వెలుగు ఈ మాటలు నన్నెంతో ఉత్తేజపరిచాయి

## శరీరములను ఆశీర్వదించుట :

సామెతలు 17:22 సంతోషము గల మనస్సు ఆరోగ్యకారణము నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును.

ఈ వచనము మనకు బాగుగా తెలుసు బైబిలు చెప్పుచున్నది మన శరీరం మంచి మాటలకు ఆలోచనలకు స్పందించునని, నా శరీరం ఆశీర్వదించాలి, ఈ రోజు నాలో ఉన్న నిస్పృహ విడిచిపోవాలి నేను క్షేమము కలిగియుండాలి.

ఒక రోజు గుండెజబ్బు కలిగి ప్రమాధంలో ఉన్న ఒక వ్యక్తి వీడియోను నేను చూసాను. ఇంతకు ముందు తాను చేయించుకున్న బైపాస్ ఆపరేషన్ వికటించి రక్తనాళాలు మూసుకుపోయాయి, అయితే అతడు మూడు నెలలుగా తన రక్త నాళాలలను ఆశీర్వదిస్తూ దేవుని యొక్క సృష్టి ఎంత అద్భుతంగా నన్ను చేసెను అని ఘనపరుస్తు వైద్యుల దగ్గరకి వెళ్లినప్పుడు మరలా రెండవ సారి బైపాస్ ఆపరేషన్ చేసిన వానిగా అగుపడ్డాడు.

నేను నా శరీరం మీద దీనిని ప్రయోగించాలని అనుకున్నాను. నా యవ్వన కాలంలో సూర్యుని వేడితో నా శరీరంలో నష్టం కలిగింది ఇప్పుడు నా వృద్ధాప్యంలో తనంలో నాభుజంపై వెనుక భాగంలో శరీరం కొంత పెరుగుదల కనిపించింది. అవి ప్రతి మూడు నెలలకు బాగు చేయించుకోవలసి వచ్చేది. అయితే నేను నా చర్మమును ఆశీర్వదించుకోవాలని నిర్ణయించుకున్నాను. మొదటిగా యేసు నామములో ఆశీర్వదించాను. ఆ తదుపరి నేను చర్మము యొక్క స్వభావమును గూర్చి చదివి నా దృక్పదాన్ని మార్చుకున్నాను. నా చర్మముతో కప్పబడిన నాలో ఉన్న పెద్ద అవయవముల గూర్చి నాకు తెలియదు అందుకే నా అవయవముల గురించి మాట్లాడాను గాని వాటితో ఎప్పుడు మాట్లాడలేదు వాటి నిమిత్తమై ఎప్పుడు మంచిగా మాట్లాడిన జ్ఞాపకాలు నాకు లేవు, విమర్శించి కృతజ్ఞతా రాహిత్యంగా మాట్లాడిన సందర్భాలే ఉన్నాయి.

చర్మము అద్భుతమైనది మనలను శుద్ధీకరించి మనకు మంచి చలువనిచ్చేది. క్రిములు మన శరీరంలోనికి రాకుండా మనపై దాడిచేయకుండా కాపాడును. మనలో శరీరం లో ఉన్న అవయవములను కాపాడును, భద్రపరచును. చర్మము కొరకు

దేవునికి వందనములు. ఈ విధంగా కొన్ని నెలలు నాచర్మము ఆశీర్వదించుచుండగా నా చర్మము స్వస్థతనొందెను. ఇక్కడ ప్రాముఖ్యమైనది నేను అభినందిస్తూ కృతజ్ఞత చెల్లించుట ప్రార్థించుట, అద్భుతంగా దేవుడు మనలను చేసెను. సణుగులు దేవుని రాజ్యమును బాధించును కృతజ్ఞత ఆకర్షించును.

డేవిడ్ గుడ్‌మన్ అను నా స్నేహితుని సాక్ష్యం. కొన్ని నెలల క్రితం నా స్నేహితుడు రిచర్ట్ ఆశీర్వాదమును గూర్చి భోధించెను, అంతగా మనం ఆలోచించని అంశం అయితే ఆయన భోధించే అంశం యొక్క ఉద్దేశ్యము నన్ను ఆకర్షించింది. ఆశీర్వాదము దేవుని అడగవలసినది కాదు, క్రైస్తవులుగా మనం అధికారం లేదా భాద్యత కలిగి నశించిపోవుచున్న ప్రపంచమునకు తీసుకువెళ్లవలసిన క్రీస్తు రాయబారులం, వ్యక్తిగత జీవితాలను రాజ్యం కొరకు ప్రభావితం చేయువారిగా ఉండాలి. మనం చేయుటకు వెళ్లి వారి జీవితాలను ఆశీర్వదించి క్రీస్తును వారికి ప్రత్యక్షపరచాలి.

ఇతరులను ఆశీర్వదించే ఆలోచన ఎంతో బావుంటుంది కాని మనలను మనమే ఆశీర్వదించుకునే సమయంలో కొంత ఇబ్బందిగా ఉంటుంది. నేను అర్హుడను కాను స్వార్ధపరుడను అనే ఆలోచనలు మన మనసులోనికి వస్తాయి. క్రీస్తు నందు మనం నూతన సృష్టి తిరిగి జన్మించబడిన వారము దేవుడు నా కొరకు ప్రత్యేక ప్రణాళిక కలిగి నన్ను సృజించెను. అని గుర్తించి నప్పుడు నా ఆలోచన దృక్పదాలు మారాయి. మనం కలిగివున్న దేహం మన ఆస్తిగా భావించి దానిని భద్రపరచాలి. మన శరీరం దేవుని ఆలయం పరిశుద్ధాత్ముడు నివశించే స్థలమని గ్రహించాలి.

నేను ఒక చిన్న ప్రయోగాన్ని ప్రారంభించాను, నేను లేచిన ప్రతిరోజు నా అవయవములను అవి పనిచేసే విధానముబట్టి దేవుని స్తుతించాను. నా వేళ్ళు దానికి కలిగిన నేర్పు చేయుచున్న పనులను బట్టి నేను స్తుతించుచున్నాను. నా కాళ్ళు నన్ను నడిపిస్తూ నిరంతరం వేగంగా అలసిపోక చేస్తున్న పనులను బట్టి స్తుతించుచున్నాను. నా శరీరంలో పనిచేయుచున్న ప్రతి అవయవము కలసి పనిచేస్తున్నందున స్తుతించుచున్నాను. ఇలా చేస్తున్నప్పుడు విడ్డూరంగా అనిపించే సంఘటన ఒకటి

జరిగింది. నేను శారీరకంగా, మనసికంగా చాలా ఆరోగ్యంగా ఉన్నాను. అప్పుడు నా ఆలోచనలు కొన్ని నెలల క్రితం నా చేతిక్రింద భాగంలో కలిగిన నొప్పుల గూర్చి జ్ఞాపకం వచ్చింది. ఒక ఎముకలో వచ్చే నొప్పి కారణంగా కొంత సేపు దానిని మర్దనా చేయవలసి వచ్చేది, ఆ నొప్పినుండి ఉపశమనం పొందడానికి ఇప్పుడు ఈ విషయమై నేను దృష్టించాను నా శరీరం స్వస్థత పొందుటకు సామర్ధ్యము కలిగియున్నది. ఒక అవయవము సరిగా పనిచేయనప్పుడు బాగుపడే ప్రకియలో ఇతర అవయవాల సహకారం అవసరం, ఇవ్వన్నియు నా ఆలోచనలో మార్పు తెచ్చాయి. మూడు వారముల తరువాత నేను ఉదయం లేచే సమయానికి ఏవిధమైనా నొప్పిలేదు మరలా ఎప్పుడు ఆ నొప్పి రాలేదు. నేను స్వస్థత వరము కలిగియున్నాను అది ఇతరులను ఆశీర్వదించుటకు ఉపయోగపడునని గ్రహించాను. నాకు ఉన్న స్వస్థతావరములు విశ్వాసముతో కొనసాగించుటకు మన శరీర బలహీనతలు స్వస్తత పరచుకోవడి మనకొరకు తెరువబడిన ఒక అద్భుతమైన అవకాశం చాలా వినయంతో ఈ పాఠము నేర్చుకున్నాను. మన నూతన శరీరాలకు ప్రభువు ఇచ్చిన సామర్ధ్యమును స్వస్థత యందు నమ్మికయుంచి ధైర్యముతో నూతన జీవన విధానము లోకి వెళ్లవచ్చును.

ఆశీర్వదించబడినప్పుడు ప్రతిఫలంగా శరీరక స్వస్థలు పొందినప్పుడు అనేక సాక్ష్యములు విన్నాను. ఈ సాక్ష్యములు మా వెబ్‌సైట్‌లో పొందుపరిచాం చదవండి

## నీ గృహమును, వివాహమును,పిల్లలను ఆశీర్వదించును :

**నీ గృహము :** నీ గృహమును ఆశీర్వదించుట ఒక చక్కని ఆలోచన ఆ ఆశీర్వాదం ప్రతి సంవత్సరం ఒక్కసారైన ప్రకటిస్తు ఉండాలి, నీవు నివాశము ఉంటున్న స్థలమును, గృహమును నీకు ఉన్న ఆత్మీయ అధికారము ఉపయోగించి ఆస్థలమును ప్రతిష్టించి సమర్పించాలి. ఆలాగు చేయుట పరిశుద్ధాత్ముని మన గృహములోనికి ఆహ్వానించుట ఆత్మ సంబంధం కాని దానిని తొలగించుట. గృహము కేవలము ఇటుకలు, సిమెంటు కాదు ఇది వ్యక్తుల సహవాసము, నీ గృహములోనికి వెళ్లుటకు నీకు చట్టపరమైన అధికారము, హక్కులు కలిగినట్లే నీకంటే ముందుగా మరియొకరికి నీ స్వాస్థ్యములోనికి వచ్చుటకు అధికారము కలదు. ఆ స్థలములో

ఇంతకుముందు ఆశీర్వాదమో, శాపమో కలుగియుండవచ్చు నీకు కలిగిన ఆత్మీయ అధికారము నీ ఆత్మీయ వాతావరణము ఇప్పటినుండి నిర్ధేశించవచ్చు ఒకవేళ అపవాది శక్తులు పాత యజమానుల నుండి కొనసాగుతుంటే నీవు గుర్తిస్తావు, ఆ శక్తులను బయటకు పంపాలా లేదా అనేది నీ ఇష్టం.

నీవు అయిష్టంగ నీకు నీవే ఏ అపవాది శక్తులు నీ గృములోనికి అనుమంతిచావో తెలుసుకోవాలి నీ గృహములో చెడ్డ చిత్రపఠాలు, బొమ్మలు, పుస్తకాలు, సంగీతం ఉన్నాయా ! ఏ విధమైన టి.వి. కార్యక్రమాలు నీ గృహములో చూస్తున్నావు. నీవు ప్రతి గదిలో నడుస్తున్నప్పుడు పలుకవలసిన ఆశీర్వచనములు తెలుసుకుందాం ! నీ గృహమును ఆశీర్వదించునప్పుడు నీ గృహము దేవునికి చెందినది. దేవునికి దీనిని ప్రతిష్టించుచున్నాను. దేవుని స్వాధీనంలో ఈ గృహములో నుండును. ఇది ఆశీర్వదించబడిన గృహము. ఈ గృహములో ఉన్న ప్రతి శాపము యేసు నామములో రక్తములో విరగగొట్టుచున్నాను. ఈ గృహములో ఉన్న చీకటి దురాత్మ శక్తులను యేసు ఇచ్చిన అధికారముతో వెళ్లగొట్టుచున్నాను మరెప్పటికి తిరిగి రాకూడదని ఆజ్ఞాపించుచున్నాను. వేదన అనైక్యత, పేదరికమును బయటకు పారద్రోలుచున్నాను.

పరిశుద్ధాత్ముడా రండి నీ నుండి రాని ప్రతి దానిని తొలగించాలని, నీ సన్నిధితో నా గృహము నింపబడి నీ ఫలములను అనగా ప్రేమ, సంతోషం, సమాధానం, ఓర్పు, మంచితనం, విశ్వాసం, స్వియ నియంత్రణను ఇవ్వండి. నాగృహమును శాంతిలో ఉప్పొంగే స్థితిని ఇవ్వండి యేసు నామములో ఈ గృహమునకు వచ్చిన ప్రతి వారు నీ సన్నిధితో నింపబడుదురు గాక ! నీ ఆస్థి సరిహద్దులలో నడుస్తూ ఆశీర్వదిస్తూ యేసు రక్తమును ప్రోక్షీకరిస్తూ విశ్వాసముతో ఆశీర్వదించాలి. ప్రతి దురాత్మ శక్తులనుండి నా ఆస్థి అందులో ఉన్న వ్యక్తుల భద్రతకై ప్రార్థించాలి. ప్రతి ప్రకృతి వైపరిత్యాల నుండి విడుదల ప్రకటించాలి.

**నీ వివాహము :**

మన వివాహాలు మనం ఆశీర్వదించునట్లుగాను లేదా శపించినట్టుగాను ఉంటాయి. కెరిక్ఉడ్ అనే వ్యక్తి ఆశీర్వదించుటలో శక్తి అనే పుస్తకము చదువుచున్నప్పుడు కొన్ని విషయాలు ఇది నిజమా అని నిర్ఘాంతపోయాను. ఎంతో ఆలోచించాను ఆ మాటలో ఎంతో నిజముందని విశ్వసించాను మన వివాహ జీవితాల్లో పిల్లలో సంతోషాలు లేకపోవటానికి గల కారణం నీవు ఆశీర్వదించక పోవటమే. ఆశీర్వదించుట వలన దేవుడు మన కొరకు నిర్ధేషించబడిన ఆశీర్వాదములను సమృద్ధిగా పొందుతాము మరియు దీర్ఘాయువు ఆరోగ్యకరమైన సంబంధాలు కూడా పొందుకుంటాము. మనం ఎవ్వరిని ఆశీర్వదిస్తామో వారితో బాగస్వాములమౌతాము శాపముల విషయమై జాగ్రత్తగా ఉండుడి. భార్య, భర్తలు ఒకరికొకరు తెలుసుకున్న వారుగా ఉంటారు. నీకు జ్ఞాపకం లేదు, నీకు వంటరాదు, నీకు జ్ఞాపక శక్తి తక్కువ అనే మాటలు మాటలాడకూడదు అవిశాపాలుగా మారి నిజమౌతాయి.

శపించవద్దు, ఆశీర్వదించు నీవు శాపవచనములు పలికితే (మరణకరమైన మాటలు పలికితే) నీకు కావలసిన దేవుని ఆశీర్వాదములను స్వాధీనపరచుకోలేవని శాపపు మాటలు మన ప్రార్ధనలు ఆలకించబడక పోవుటకు కారణమౌను. ఆశీర్వదించుట అనేది క్రొత్త భాష నేర్చుకున్నట్లు వింతగా ఉంటుంది ఉదా॥ నికోలా తండ్రి కుమారా పరిశుద్ధాత్మ నామములో నిన్ను ఆశీర్వదించుచున్నాను. దేవుని సమస్త మంచితనము నీపై విడుదల చేస్తున్నాను దేవుని ఉద్దేశ్యం నీ జీవితంలో నెరవేరి నిన్ను ఫలియింపచేయును గాక ! ప్రజలను ప్రేమించి వారికి ఆతిధ్యమిచ్చే వరముతో ఆశీర్వదించుచున్నాను. ప్రజలను సౌకర్యముగా ఉంచే వరముతో ఆశీర్వదించుచున్నాను. నీవు దేవుని ద్వారా ఏర్పరచబడ్డ ఆతిథ్య ప్రియుడవని ప్రకటించుచున్నాను. రాబోవు సంవత్సరాలలో కూడా నీవు ప్రజలకు ఆతిధ్యమిచ్చే వ్యక్తిగా ఉండునట్లు ప్రభువు బలపరచి నిన్ను దీర్ఘాయువుతో నింపి సంతోష తైలముతో నిన్ను ఆశీర్వదించును గాక.

## నీ పిల్లలు :

పిల్లలను ఆశీర్వదించే విధానాలు అనేకములు నాలుగు సంవత్సరాల నా మనుమరాలని ఈ రీతిగా ఆశీర్వదించాను. యాష్లీ నీ జీవితమును ఆశీర్వదించుచున్నాను నీవు అద్భుతమైన దైవికమైన స్త్రీగా అగుదువు గాక! నీవు తీసుకునే ప్రతి నిర్ణయములో జ్ఞానము, వివేచన గల దానివై స్థిరముగా ఉందువు గాక, నీ శరీరము వివాహము అగు వరకు పవిత్రత కలిగి బలముగా ఆరోగ్యముగా ఉందువు గాక! దేవుడు నీకొరకు నిర్దేశించిన పనికొరకు నీ పాదములు, చేతులు పనిచేయును. నీ నోటిని కూడా ఆశీర్వదించుచున్నాను. నీనోరు సత్యమును, ప్రోత్సాహకరమైన మాటలు పలుకును గాక నీ హృదయము దేవుని యెడల యాదార్ధముగా నుండును. నీకు రాబోయే భర్త కలుగబోయే పిల్లలు ధనముతో ఐక్యతతో వర్ధిల్లుదురు గాక. యాష్లీ నీ తండ్రిగా ఉన్నందుకు గర్వపడుచున్నాను. నిన్నెంతగానో ప్రేమించుచున్నాను.

కొన్ని పరిస్థితులు ప్రతికూలంగా ఉంటే దానికి తగినట్లుగా వారిని ఆశీర్వదించాలి. వారు బడిలో పాఠాలు నేర్చుకోవడంలో కష్టపడుతూ ఉంటే వారికి జ్ఞాపక శక్తి బోధనలో ఉన్న మూలాంశములు అర్ధమగునట్లు వారిని ఆశీర్వదించాలి. వారు ఒక వేళ గేలి చేయబడుతూ ఉంటే వారు జ్ఞానములో ఎదుగుచూ స్థిరముగా ఉండి దేవుని కృప పొందునట్లు వారిని ఆశీర్వదించాలి.

ఒక స్త్రీ తన మనుమడుతో మాట్లాడిన సంగతి జ్ఞాపకం చేస్తున్నాను. ఆమె తన మనుమడి తప్పులను అతని తిరుగుబాటు స్వభావము అతని తప్పు ప్రవర్తన గూర్చి మాత్రమే మాట్లాడుతుంది. తన ప్రవర్తన సరిచేయుబడినట్లు అతనిని క్యాంపుకు పంపాము. అక్కడ కూడా అతనిని సాధుపరచబడలేక పోయెను. గనుక అతనిని ఇంటికి పంపివేసెను. కొంత సేపు విన్న తరువాత నీకు తెలియకుండానే మీ మనుమదని శపించిచున్నారని ఆమెతో చెప్పాను. నీ మాటలచేత అతనిని బంధించుచున్నాము. అప్పుడు తన మనుమడి గురించి చెడ్డగా మాట్లాడటం మానివేసింది. వెంటనే కావాలని నేను ఆశీర్వదించుట ప్రారంభించాను. కేవలం అతనిని మాత్రేమ కాక తన తండ్రిని,

తన తాతను కూడా ఆశీర్వదించాను. కొద్దిరోజులలో ఆ పిల్లవాడిలో ఎంతో మార్పు వచ్చింది. మరలా క్యాంపుకు వెల్లి వర్ధిల్లాడు. ఆశీర్వదించుట ఉన్న శక్తిని గురించి వెనువెంటనే ఆమె వచ్చి తన స్పందన తెలియచేస్తు మాట్లాడింది.

తండ్రి తన పిల్లకిచ్చే అపూర్వమైనది తండ్రి ఆశీర్వాదాలు. ఫ్రాంక్ హామండ్ అనే వ్యక్తి వ్రాసే పుస్తకంలో నేను ఈ విషయాలు నేర్చుకున్నాను. తండ్రి ఆశీర్వాదము లేకుండా మనకు  తెలియకుండా మనం ఎంతో కోల్పోతుంటాము మరి ఎవ్వరూ ఏదీ పూడ్చలేని సూన్యత అక్కడ ఏర్పడుతుంది. తండ్రులారా మీ పిల్లల మీద చేతులుంచి తరచు వారిని ఆశీర్వదించండి. నీకు నీ పిల్లలకు ఎంత మంచి కార్యములు జరుగునో మీరు కనుగొనెదరు. ఇది చెప్పిన ప్రతిసారి అక్కడ ఉన్న తల్లిదండ్రులతో ఈ రీతిగా నీ పిల్లలను ఎంతమంది ఆశీర్వదిస్తున్నారు అని ప్రశ్నించగా చాలా తక్కువ మంది వారు చేతులు పైకెత్తారు అప్పుడు ఆ ప్రశ్నను మరలా మరోలాగు అడిగాను ఇప్పటి వరకు ఎన్నడు వారి పిల్లలపై చేతులుంచి ఆశీర్వదించని వారు ఎంతమంది అని అడిగినప్పుడు అందరు చేతులు పైకెత్తారు.

అప్పుడు నేను వారిని వారికి ఆత్మీయతండ్రిగా ఉండే అవకాశం ఇమ్మని అడిగాను. అందును బట్టి పరిశుద్ధాత్మ శక్తిద్వారా నేను వారు ఇంతకు ముందు పొందని తండ్రి ఆశీర్వాదము అనుగ్రహించాను. అక్కడ వారి స్పందన అత్యానందం, ఆనందభాష్పాలు, గొప్పవిడుదల, సంతోషం, స్వస్థత, ఎంత అమోఘం నీవు తండ్రి ఆశీర్వాదం కొరకు ఆరాటం పడుచున్నట్లయితే నేను చేసినట్లుగానే ఈ ప్రకటన చేయండి ఈ ఆశీర్వచనమును ఫ్రాంక్ హేమండ్ పుస్తకమునుండి స్వీకరించాను.

**తండ్రి ఆశీర్వాదము :**

నా బిడ్డా నీన్ను ప్రేమించుచున్నాను. నీవు ప్రత్యేకమైనవాడవు నీవు దేవుని నుండి ఇవ్వబడిన బహుమానం నీకు తండ్రినై యున్నందుకు దేవునికి వందనాలు నేను నిన్ను ప్రేమించుచున్నాను. నిన్నుబట్టి అతిశయించుచున్నాను. నిన్ను బాధించి గాయపరిచే మాటలకై చాలా బాధపడుచున్నాను. నీవు వినవలసిన మాటలు నేను పలకనందుకు విచారిస్తున్నాను. నా అతిక్రమములను బట్టి నా పితరుల పాపములను బట్టి సంక్రమించిన ప్రతి శాపము నుండి విడుదల ప్రకటిస్తున్నాను. శిలువలో యేసు మన ప్రతి శాపమును తీసివేసి ఆశీర్వాదములోనికి నడిపించినందుకు వందనములు.

నీ హృదయములో కలిగిన గాయములన్నిటికి స్వస్థత కలుగునట్లు నీవు పొందిన తిరస్కారము, విస్మరణ, ధూషణ వీటి ద్వారా నీవు అనుభవించిన బాధనుండి స్వస్థత ఆశీర్వాదము యేసు నామములో ప్రకటించుచున్నాను. నీపై పలకబడిన కౄరమైన మాటలు, అన్యాయపు మాటల నుండి విడుదల ప్రకటిస్తున్నాను. సమాధానము పొంగిపొర్లునట్లు నీవు ఫలియించినట్లు ఆ ఫలము నిలుచునట్లు నిన్ను ఆశీర్వదించుచున్నాను. నీకు విజయం దొరకాలని నీవు తలగా ఉండాలిగాని, తోకగా ఉండకూడదని నీవు పైవానిగా ఉండాలి గాని, క్రిందవానిగా ఉండకూడదని ఆశీర్వదించుచున్నాను. నీకు దేవుడిచ్చిన కృపావరములను ఆశీర్వదించుచున్నాను. నీవు మంచి నిర్ణయాలు జ్ఞానంతో చేస్తూ క్రీస్తు ద్వారా సంపూర్ణ శక్తి లోనికి అభివృద్ధి కావాలని ఆశించుచున్నాను.

నీవు దీవించబడి దీవెన పొర్లి పారునట్లుగా ఇతరులకు నీవు ఆశీర్వాకరముగా ఉండునట్లు నిన్ను ఆశీర్వదించుచున్నాను. ఈ లోకమునకు ఉప్పుగా, వెలుగుగా నుండి ఆత్మ సంబంధమైన ప్రభావము కలిగిన వ్యక్తిగా ఉండాలని ఆశీర్వదించుచున్నాను. నీవు ఆత్మ సంబంధమైన వాటిని లోతుగా అర్థం చేసుకొని దేవునికి దగ్గరగా నడవాలని నీవు త్రొట్టిల్లకుండా పడిపోకుండా ఉండి నీ పాదములకు నీ త్రోవలకు దేవుని వాక్యము వెలుగై ఉండాలని ఆశీర్వదించుచున్నాను. యేసు నిన్ను చేసిన స్త్రీ / పురుషునిగా నీవుండాలని ఆశీర్వదించుచున్నాను. మట్టిలో బంగారం వెదకక మనుష్యులలో బంగారం

కనుగొని వారియందు ఆనందించే వ్యక్తిగా ఉండాలని నిన్ను ఆశీర్వదించుచున్నాను.

నీవు పనిచేయుచున్న ప్రదేశములో దేవుని ప్రకటించువానిగా మాత్రమే కాక ఒక మాదిరిగా మంచి గుణము కలిగి దేవుని మహిమ పరుస్తూ అన్ని విషయాలలో సృజనాత్మకత కలిగి వర్ధిల్లాలని ఆశీర్వదించుచున్నాను. మంచి స్నేహితులను కలిగియుండాలని దేవుని దయ, మనుష్యుల దయ నీవు పొందాలని ఆశీర్వదించుచున్నాను. నీవు పొర్లి ప్రవహించే ప్రేమ కలిగి దేవుని కృప ఇతరులకు పరిచయం చేసివానిగా నీవు ఆశీర్వదించబడు నా కుమారుడా క్రీస్తులో అన్ని ఆత్మీయ ఆశీర్వాదములతో నీవు ఆశీర్వదించబడుదువు గాక ! ఆమెన్.

**తండ్రి ఆశీర్వాదములు విలువలను గూర్చిన సాక్ష్యము :**

నా తండ్రి ఆశీర్వాదించుట ద్వారా నేను మార్చ బడ్డాను. నేను పుట్టినది మొదలు ఇలాంటి సందేశం నేను వినలేదు, నేను ఉన్న ఈ స్థితిని గూర్చి నా శరీర సంబంధమైన తండ్రి ఎప్పుడూ పలుకలేదు, దేవుడే రిచర్డ్స్ గారిని నా దగ్గరకి పంపి నేను ఏ విషయమై ప్రార్థించాలో ఆత్మీయ తండ్రిగా నాపై ఆ విధమైన ఆశీర్వాదములు పలుకుటకు ఆయన పంపబడెను. మీరు ఆత్మీయ తండ్రిగా కుమారుడైన నా మీదకు ఆశీర్వాదము పలికినప్పుడు నా హృదయం ఆనందించింది. నేను ఇప్పుడు సంతోషంగా ఆశీర్వదించబడిన వానిగా ఉన్నాను.

**– పాస్టర్ విక్లిఫ్ అలూమాసా,** కెన్యా,

నేను కృంగిపోయి బాధతో నా జీవిత ప్రయాణం చేస్తున్నాను. ఆత్మ, ప్రాణము, శరీరముతో ఎన్నో పోరాటములు పోరాడాను. నేను స్వస్థత పరచబడుటకు నా గతం నా పితరుల పాపం క్షమించబడకపోవటమే ఆటంకాలుగా మారాయి, అతడు చేసిన తప్పుల కొరకు మాత్రమే కాక అతడు చేయని వాటి కొరకు కూడా నన్ను ప్రేమించుచున్నాడని నా తండ్రి ఎప్పుడూ నాకు చెప్పలేదు. నా హృదయములో వినాలని ఆశించే ఆ ఆదరణకరమైన ప్రేమమాటలు నేను ఎప్పుడూ వినలేదు. నేను ఆలాగు క్షమిస్తున్నప్పుడు నా అంతరంగములో స్వస్థత నా కృంగుదల నుండి విడుదల పొందాను.

నాలో ఇంకా శారీరక సూచనలు కలిగాయి. అందులో ప్రధానమైనది చిరాకు దీనికి వైద్యులు మందులు, ఆహార నియమాలు చెప్పారు గాని అవి కొంతమేరకు ఉపయోగపడెను. ఆ సూచనలు కనిపించినప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పేవారు గాని పరిష్కారం చెప్పేవారు కాదు. తండ్రి ఆశీర్వాదము గురించి నా స్నేహితుడు రిచర్డ్ కొన్ని ఉపమానాలు చెప్పాడు. వాటి వలన ప్రజలలో వచ్చిన స్పందన చెప్పేవారు. నా ఆత్మలో ఈ ఆలోచనలు గ్రహించ గలిగాను, పట్టుకున్నాను. నా తండ్రిని క్షమించాలని అవగాహన కలిగి అలా చేసినప్పుడు నోలో ఉన్న సూన్యత పోయి నాలో సంతృప్తి కలిగింది.

ఒక ఉదయ కాలం కాఫీ షాపులో ఇలా జరిగింది. నా తండ్రి చేయని పని రిచర్డ్స్ నా తండ్రి స్థానములో ఆశీర్వాదం అందిస్తున్నారు. ఆ క్షణంలో పరిశుద్ధాత్మడు నన్ను అభిషేకించి ఆ రోజంతా దైవ సన్నిధి నాతో ఉన్నది. అది ఒక అద్భుతమైన అనుభవం నా ఆత్మ నాలో సమాధానముతో కన్నీరు విడిచెను. ఊహించని ఫలితంగా నాలో కనిపించే చిరాకు ఆవేధన సంపూర్తిగా తొలగిపోయాయి. వైద్యులు నాకిచ్చిన మందులు ఆహార పదార్ధాలు బయట పారవేశాను. నా ఆత్మ దేని కొరకు ఆశించిందో అది నేను పొందినప్పుడు నా శరీరం కూడా స్వస్థత పొందెను. **-రేమన్**

తండ్రి ఆశీర్వాదము పెద్దగా నాపై నేను ప్రకటించుకున్నాను. భావోద్వేగము ఆపుకోలేక ఆనందభాష్పాలతో వుండి ప్రభువు ఇచ్చిన స్వస్థత అనుభవించాను. నా స్వంత తండ్రి నన్ను ఎప్పుడు శపిస్తూ ఆయన మరణ పర్యంతం చెడ్డ మాటలు పలుకువాడు, కాని ఈ ఆశీర్వచనం తరువాత ఎంతో విడుదల పొందినట్లు భావించాను

**– మాండీ**

నేను తండ్రిగా ఆశీర్వాదము పలికినప్పుడు అది ఎంతో ప్రభావం చూపేది. అనేక సాక్ష్యాలు నా వెబ్సైట్ లో మీరు చదువ వచ్చు దానితోపాటు తండ్రి ఆశీర్వాదములు అనే వీడియో కూడా మీరు చూడవచ్చు.

**ప్రవచనాత్మకంగా ఇతరులపై ఆశీర్వాదము విడుదల చేయవచ్చు :**

నేను కొన్ని ఉదాహరణలు చెప్పి మీరు ప్రారంభించుటకు నేను సహాయపడగలను. అయితే మీరు దేవుని నోరుగా దైవాశీర్వాదము విడుదల చేసే వారిగా ఉండునట్లు పరిశుద్ధాత్మ సహాయం అడగాలి సరియైన సమయంలో సరియైన మాట పలకాలి పరిస్థితులు అనుకూలిస్తే ఆత్మలో ప్రార్థించి భాషలు మాట్లాడుచూ ఆరాధించే వారిగా ఉండాలి. ఇలాంటి అనేక విధానాలు మాదిరగా తీసుకోవచ్చు పరిశుద్ధాత్ముడు మిమ్మును నడపించునని నమ్మండి పరిశుద్ధాత్మ హృదయ స్పందన వినండి నెమ్మదిగా ప్రారంభించవచ్చు అయితే త్వరగా దేవుని హృదయాన్ని పట్టుకోవాలి.

**నీవు పనిచేయు స్థలాన్ని ఆశీర్వదించు :**

మొదటి భాగమును చూడండి నేను ఉదహరించిన వాటిని నీ పరిస్థితులకు అన్వయించండి దేవుడు మీకు చూపించు వాటికి సిద్దమవ్వండి. అవి నీ ఆలోచనా విధానమును సరిచేయును. ఆశీర్వాదము మాయ కాదు, ఉదాహరణకు అవసరం లేని వాటిని ప్రభువు వారింఎ కొనిపించడు అంతేకాదు దేవుడు సోమరులను యదార్థత లేని వారిని ఆశీర్వదించడు. నీవు ఆయన షరతులను అంగీకరిస్తే అప్పుడు నీ వ్యాపారమును ఆశీర్వదించును. దేవుడు నీవున్న స్థితిలో నుండి ఆయన కోరుకునే పరిస్థితికి నిన్ను నడిపిస్తాడు. ఆయన సూచనలు లేదా దేవుని చేత పంపబడిన వారి సలహాలు వినండి. దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు. నీవు విజయుడవు కావాలని కాంక్షించుచున్నాడు. ఆయన దయ నీమీదకు వచ్చునని విశ్వసించాలి.

బెన్‌ఫాక్స్ నుండి ఈ సాక్ష్యమును వినియున్నాను. నేను చేయుచున్న రియల్ ఏస్టేట్ వ్యాపారం గత కొన్ని సంవత్సరాలుగా వడిదుడుకులు నష్టాలను చూస్తున్నాను. నేను పనిచేయలేనంత నాలో ఆందోళన కలవరం పెరిగిపోతుండగా నాకొరకు ప్రార్థించమని అనేకమందిని అడిగాను. 2015 వ సంవత్సరం ప్రారంభంలో దైవజనులు బ్రెంటన్ గారు ప్రతి ఒక్కరు ఉద్యోగ, వ్యాపార, కుటుంబ మరియు ఇతర విషయాలలో ఆశీర్వాదం ఎలా పొందాలో తెలియజేసే సందేశాలు ప్రసంగించుచున్నారని

వినియున్నాను. అప్పటి వరకు ఈ విషయాలలో నాకు సహాయం చేయమని అడగటమే నాకు తెలుసు మన ఆశీర్వాదము కొరకు మనమే ప్రకటించుకోవాలి అనే ఆలోచన నాకు తెలియదు ఇప్పుడు బైబిల్ మొత్తం ఈ విధానం గురించి వ్రాయబడుట నేను గమనించాను.

దేవుడు నన్ను పిలిచి యేసు నామములో అధికారమిచ్చాడని నేను ఎరుగుదను, నా పనిని ఆశీర్వదించమని అడిగాను. దేవుని మాట పలికి దాని కొరకు వందనాలు చెప్పుటకు నా పనిని ఆశీర్వదించుట ప్రారంభించాను. ప్రతి రోజు నా పనిని ఆశీర్వదించుచు దేవునికి వందనాలు తెలియజేస్తూ నా వ్యాపారంలో మంచి ఖాతాదారులను పంపమని కోరాను. తరువాత 12నెలలలో నా పని ఎంతో వృద్ధిచెందింది కొన్ని సార్లు ఎంతో కష్టమైన పనిని కూడా సులువుగా చేయగలిగేవాడిని మనం చేసే ప్రతి పనిలో దేవుని భాగస్వామ్యం చేయుట మన పనిని ఆశీర్వదించుట దేవుడు మనలను పిలిచిన పనిలో భాగమని నేర్చుకున్నాను. కావున దేవునికే సమస్త మహిమ ఘనత చెల్లునుగాక ! నా పనిలో ప్రతిరోజు కావలసిన జ్ఞానం సృజనాత్మకైన ఆలోచనలు ఇవ్వాలని పరిశుద్ధాత్మని ఆహ్వానించాను. ప్రత్యేకంగా పరిశుద్ధాత్మ దేవుని సహాయం కోరినప్పుడు మనం చేయదలచిన పని తేలికగాను అనుకున్న సమయం కంటే ముందుగాను ముగించగలిగానని గమనించాను. ఆశీర్వాదమును గూర్చి బోధ ఎలా చేయాలనే అవగాహన అనేక సంఘాలు మరచిపోయాయి. ఈ విషయం నేను మాట్లాడిన అనేక క్రైస్తవ సంఘాలనుండి గ్రహించాను నా పనిని ఆశీర్వదించుకొనుట ఇతరులను ఆశీర్వదించుట అలవాటుగా మారింది. దేవుని వాక్యానుసారముగా యేసు నామములో నేను ప్రకటించునవి అనేకులలో ఫలియించి ఆ ఫలం చూడాలని ఎంతో మంది ఎదురుచూచుచున్నారు.

## సమాజమును ఆశీర్వదించుట :

ఇక్కడ నేను సంఘమును గురించి ఆలోచించుచున్నాను లేదా ఇలాంటి వ్యవస్థ కొరకు ఆశీర్వాదముతో పనిచేయునట్లుగా సమాజమును ఆశీర్వదిస్తున్నాను. ............................సమాజపు ప్రజలు యేసు నామములో మీరు దేవుని ఉద్దేశ్యములు తెలుసుకొని బ్రతకాలని దేవుని గురించి తెలుసుకోవాలని ఆయన ఆశీర్వాదాలు తెలుసుకోవాలని మీకుటుంబ జీవితం పరిస్థితుల అన్నిటిలో ఆయన ఆశీర్వాదాలు తెలుసుకోవాలని ఆశీర్వదించుచున్నాను. ఈ సమాజంలో ఉన్న ప్రతి కుటుంబమును ఆశీర్వదించుచున్నాను. ప్రతి వివాహమును వారి సంబంధాలను వివిధ తరాల కుటుంబ సభ్యులను ఆశీర్వదించుచున్నాను. మీ ఆరోగ్యమును సంపదను ఆశీర్వదించుచున్నాను. మీ చేతి పనిని ఆశీర్వదించుచున్నాను. నీకు సంబంధం ఉన్న అన్ని విషయాలలో సంపూర్ణంగా ఆశీర్వదించబడుదురు.

బడిలో ఉన్న పిల్లలు బాగుగా నేర్చుకోవాలని వారికి బోధించుచున్న వారిని, వాటిని అర్థం చేసుకోవాలని వారు అభివృద్ధి చెంది జ్ఞానములో దేవుని దయలో మనుష్యుల దయలో వర్ధిల్లాలని ఆశీర్వదించుచున్నాను. అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, పాఠశాల క్షేమంగా ఉండాలని, దేవునియందలి విశ్వాసం ప్రకటించే సాక్ష్యము ఉండాలని ఆశీర్వదించుచున్నాను. ఈ సమాజంలో ఉన్న ప్రతి ప్రజల హృదయాలతో మాట్లాడుచున్నాను. దేవుని ఆత్మకు, ఆయన మాటకు స్పందించేవారిగా ఉండాలని ఆశించుచున్నాను. పరలోకపు ఆనందం మీ సంఘంలో, మీ సమాజంలో ఉంప్పొంగాలని ఆశీర్వదించుచున్నాను.

ఒక వ్యవసాయ సమాజం అయితే వారికి ఈ విధంగా ఆశీర్వాదం పలకాలి, నీవు భూమిని పశువులను ఆశీర్వదించాలి. ఒక వేళ నిరుద్యోగం సాధరణమైతే స్థానిక వ్యాపారములను ఆశీర్వదించాలి, అవి వారికి ఉద్యోగ అవకాశాలు కలిగిస్తాయి. వారు దానికి అర్హులా కాదా అనేది ఆలోచించవద్దు వారి అవసరాలను బట్టి ఆశీర్వాదములపై గురిపెట్టండి. వారు పొందిన ఆశీర్వాదం ఎక్కడ నుండి వచ్చిందో ప్రజలు వారి హృదయాలలో గుర్తిస్తారు.

## భూమిని ఆశీర్వదించుట :

ఆదికాండములో దేవుడు మానవాళిని ఆశీర్వదించి వారికి ఈ భూమిపై జీవరాసులన్నిటిపై అధికారం అనుగ్రహించి వారిని విస్తరించి ఫలించమని ఆజ్ఞాపించెను. మానవాళికి కలిగిన మహిమకు ఇదే అసలైన దృక్పదము. నేను కెన్యా దేశములో ఉన్నప్పుడు నేను ఒక మిషనరీ వీధి బాలలను పిలిచి వ్యవసాయమును గురించి బోధించుచున్నాడు. అయితే ఒక ముస్లిం వ్యక్తి తన భూమిని శపించారు గనుక అది ఫలించుట లేదని నాకు తెలిపారు నేను నా మిషనరీ సహోదరుడు ఆ భూమిని ఆశీర్వదించగా అది ఫలభరితంగా మారింది. ఆశీర్వదించుట ద్వారా విడుదలయ్యే దేవుని శక్తి బయలుపరచబడింది.

నేను కెన్యాలో ఉన్నప్పుడు మా సంఘం సహాయం చేస్తున్న పిల్లల ఆశ్రమానికి వెళ్లాను వారి తోటలను, ఆవులను ఆశీర్వదించాను. అది విస్తారంగా ఫలించింది. జెఫ్ విల్కుంద్ ఫిలిప్పిన్స్ సంఘంలో జరిగిన ఒక సంఘటన చెప్పారు. భయంకరమైన వర్షాభావం ఉన్నప్పుడు వారి చర్చి స్థలమును ఆశీర్వదించగా వారి మందిర స్థలములో వర్షము కురిసెను. చుట్టు ప్రక్కల రైతులు ఆ ప్రాంతమునకు వచ్చి గోతులలో ఉన్న నీటిని తోడుకొనిరి. ఆశీర్వదించుట ద్వారా దేవుని దయ, అద్భుతం విడుదల అగునని అనుటకు మరో నిదర్శనం.

## దేవుని ఆశీర్వదించుట :

ఈ అంశం నేను చివరలో మాట్లాడుచున్నాను. వాస్తవానికి ప్రారంభంలో ప్రస్తావించాలి, నేను ముగింపులో వ్రాయుట ఎందుకంటే దేవుని ఉద్దేశ్యాలు, దయ ఎవరి మీదో, దేనిమీదో ప్రకటించుట మాదిరిగా అక్కడ సరిపడదని చెప్పలేదు దానికంటే సంతోషపరచాలనేది కూడా నా ఆలోచన

దేవుని ఏలా ఆశీర్వదిస్తాము మనం చేసే ఒక విధానం ***103వ కీర్తనలో తెలియపరచబడినది. నా ప్రాణమా యెహోవాను సన్నుతించును ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము.***

మన ఆత్మ దేవునియొద్దనుండి పొందిన మేలులు ఏవి ?

ఆయన క్షమించును, స్వస్థ పరచును, విమోచించును, కిరీటమిచ్చును, తృప్తిపరచును, నూతన పరచును.

నాకు దేవుడు చేసిన ప్రతి మేలును జ్ఞాపకం చేసుకొని ప్రతి రోజు కృతజ్ఞతలు చెల్లించుట అలవాటు చేసుకున్నాను. నా కొరకు చేసిన ప్రతి పనిని జ్ఞాపకం చేసుకొని దేవుని ఘనపరచెదను. నీవు చేసిన మేలుకు ప్రతిగా మీ పిల్లలు మీ యొద్దకు వచ్చి నీకు వందనాలు చెప్పి అభినందిస్తే నీకు ఎలా ఉంటుంది. నీ హృదయమును ఆనందింపజేసి వారికి ఇంకా ఎక్కువ చేయాలనిపిస్తుంది.

**పాఠకుల నుండి చివరి మాట :**

ఆశీర్వదించుట నా జీవితమును ఎంత రూపాంతరం చెందించిందో వివరించుట చాలా కష్టం నాకున్న చిన్న అనుభవములో ఆశీర్వదిస్తాను అన్నప్పుడు ఎవ్వరు వద్దు అనలేదు ఒక ముస్లిం సహోదరుని కూడా ఆశీర్వదించే అవకాశం కలిగింది. ఇతరులను ఆశీర్వదించటం అంటే వారి జీవితపు తలుపులు తెరిసినంత సులువు ఏవిధమైన అపోహలు లేకుండా దేవుని రాజ్యమును వారి జీవితంలో ప్రవేశింప చేయాలి. నా మటుకు ఆశీర్వాదపు ప్రార్ధన చేయుట నా ప్రార్ధనలో ఒక పనిముట్టుగా మారిపోయింది. నా జీవితంలో భాగంగా మారింది. ఇదివరకు నా జీవితంలో లేనిది ఇప్పుడు అమర్చబడింది. **- శాంఢి**

**రచయిత చివరి మాట :** యేసు క్రీస్తులో క్రైస్తవునిగా అధికారము కలిగియున్నావని విశ్వసిస్తే నీవు ప్రపంచాన్ని మార్చగలవు ఈ మాట దేవుని దగ్గరనుండి వచ్చినదని నా విశ్వాసం

## అన్వయించుకొనుట

నిన్ను బాధించిన వారిని ఎవరినైనా జ్ఞాపకం చేసుకొని అవసరమైతే వారిని క్షమించి కొంత ముందుకు వెళ్లి వారిని ఆశీర్వదించండి. నిన్ను గాని ఇతరులను గాని నీవు తరచుగా శపించే మాటలను పరిశీలించండి ఆ విషయమై ఏమి చేయాలనుకుంటున్నావు.

నీ నిమిత్తం, నీభార్య నిమిత్తం,నీ పిల్లల నిమిత్తం ఆశీర్వచనములను వ్రాయుము.

మరొక వ్యక్తిని కలసివారి మీద ప్రవచించుటకు స్వేచ్ఛగా ఉండండి ఆ వ్యక్తిని ప్రోత్సహించుటకు ఖచ్చితమైన ప్రత్యక్షతను ప్రభువును అడగండి సాధారణమైన మాటలతో మాట్లాడుట ప్రారంభించండి. ఉదా॥ యేసు నామములో నిన్ను ఆశీర్వదించును దేవుని ఉద్దేశ్యాలు, ప్రణాళికలు ఫలియింపులోనికి వచ్చును గాక ! కనిపెట్టండి ఓర్పుగలిగి ఉండండి. మీరు క్రీస్తు యేసు మనస్సు కలవారని జ్ఞాపకం ఉంచుకొనండి. ఇప్పుడు మీరు చేసిన పని మీ ఎదుట ఉన్న వ్యక్తి చేయునట్లుగా మీ మీద ప్రవచింపనీయుడు

నీ సంఘంలో మీ ప్రాంతాన్ని ప్రదేశములను స్వస్థపరుచుటకు సాముహిక ఆశీర్వాదాన్ని రూపొందించండి లేదా మీరు చేస్తున్నవంటి కలిగియున్న పరిచర్యను ఆశీర్వదించండి

# క్రైస్తవునిగా అవ్వటం ఎలా ?

ఈ చిన్ని పుస్తకం క్రైస్తవుల కోసం వ్రాయబడింది. క్రైస్తవులు అంటే మంచి స్థితి కలిగి చక్కగా జీవిస్తున్న వారని కాదు, ఆత్మమూలముగా తిరిగి జన్మించిన వారు యేసుక్రీస్తును ప్రేమిస్తూ వెంబడించువారు అని నా భావన

మనుష్యులు మూడు భాగాలుగా చేయబడ్డారు ఆత్మ, మనస్సు, శరీరము. ఆత్మ పరిశుద్ధడైన దేవునితో సహవాసము కలిగియుండుటకు రూపొందించబడింది. మనుష్యులు దేవునితో సాన్నిహిత్య సంబంధం కలిగియుండుటకు సృష్టించ బడినారు, అయితే పాపము మనుష్యుని దేవుని నుండి వేరుచేసి మరణాన్ని సంప్రాప్తించింది.

పర్యవసానంగా ప్రజలు వారి మనస్సుతోను, శరీరములతోను పనులు చేయుచున్నారు. మనస్సు తెలివితో ఇష్టాలతో భావోద్వేగాలు కలిగియుంటాయి. దాని ఫలితముగా లోకములో స్వార్ధం, గర్వం, అత్యాస, ఆకలి, యుద్ధాలు నిజమైన శాంతిలేక అర్ధ రహితంగా జీవిస్తున్నారు. అయితే దేవుడు మానవాళిని విమోచించుటకు ప్రణాళిక కలిగిన వానిగా ఉన్నారు. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసు దేవుని ఈ లోకములోనికి పంపి మానవాళికి దేవుని ప్రత్యక్షపరిచెను. ***"నన్ను చూచిన వారు తండ్రిని చూచినట్లే"*** మరియు పాపముయొక్క పర్యవసానాలను పొందుటకు ఆయన పంపబడెను. ఆయన ఘోరమైన శిలువ మరణము ఆదిలోనే ప్రణాళిక కలిగి పాతనిబంధన గ్రంథములో అనేక ప్రవచనాలుగా తెలియపర్చబడింది. మానవాళి పాపముల కొరకై వెల చెల్లించాడు క్రీస్తు ప్రభువు దేవుని న్యాయము తాద్వారా సంతృప్తి చెందింది.

అయితే దేవుడు క్రీస్తును మృతులలోనుండి లేపి ఆయనయందు విశ్వాసముంచిన వారిని కూడా ఆలాగే నిత్య జీవము కొరకు ఆయనతో నిత్యత్వము గడుపుటకు లేపుదునని వాగ్ధానము చేసెను. అది ఖచ్చితమనుటకు ఇప్పుడు ఆయన ఆత్మను మనకు అనుగ్రహించెను. మనము ఆయనను తెలుసుకొని ఆయనతో నడిచి ఈ భూమిమీద జీవించినట్లుగా మనకు ఆత్మలు అనుగ్రహించెను.

కావున క్రీస్తు యేసు సువార్త యొక్క సారము ఇదే నీవు నీ అతిక్రమము తెలిసుకొని ఒప్పుకొని క్రీస్తు నీ శిక్షను శిలువలో ఆయన మీద వేసుకొని నీకొరకు మరణించి తిరిగి లేచేనని ఆయన నీతి నీకివ్వబడిందని నీ మనస్సును పునరుత్తేజించుటకు పరిశుద్ధాత్ముని పంపెనని నమ్మి విశ్వసించినట్లయితే నీవు మరల దేవునితో సహవాసము కలిగి సాన్నిహిత్యం కలిగి ఉండగలవు. ఇదే మారు మనస్సు తిరిగి జన్మించిన అనుభవం. అందుకొరకే దేవుడు నిన్ను సృజించెను క్రీస్తు ప్రభువు నిన్ను మరణము నుంచి లేపి మహిమోన్నితమైన అక్షయమైన జీవితమును ఇచ్చును.

నీవు ఇతరులకు ఆశీర్వాదకరముగ ఉండునట్లు, నీవు ఈ భూమి మీద జీవితమును కొనసాగించుచున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు నిన్ను శుద్ధిచేసి యేసు గుణములోనికి, రూపములోనికి మార్చుటకు నీలో పనిచేయును.

ఎవ్వరు యేసును ఆయన చెల్లించిన వెలను అంగీకరించరో వారు తీర్పులోనికి ప్రవేశించెదరు దాని పర్యవసానాలు అనుభవించెదరు. అది నీకు అక్కరలేదు.

నీవు ప్రార్ధించే ప్రార్ధన. నీవు హృదయపూర్వకంగా ఈ ప్రార్ధన చేస్తే తిరిగి జన్మించిన వాడవు రక్షించబడతావు

పరలోకమందున్న దేవా ! యేసు క్రీస్తు నామములో నీ యొద్దకు వచ్చాను. నేను పాపినని గ్రహించి ఒప్పుకొనుచున్నాను. (నీకు తెలిసిన నీ పాపములన్నిటిని ఒప్పుకో) నా పాపమును బట్టి నన్ను క్షమించండి నీవు లేకుండా జీవించిన జీవితాన్ని క్షమించడి. నీవే దేవుని కుమారుడవని నాకొరకు శిలువలో రక్తము కార్చి మరణించి తిరిగి లేచిన దేవుడవని విశ్వసించుచున్నాను. నాపాపములు విడిచి నీ వైపు మల్లుకొనుటకు ఇష్టపడుచున్నాను.

***రోమా 10:9లో వాక్యము చెప్పినట్లుగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయందు విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు.***

ఇప్పుడే నా ఆత్మకు యేసు దేవుడని ఒప్పుకొనుచున్నాను. యేసును తండ్రి మృతులలోనుండి లేపెనని విశ్వసించుచున్నాను. ఈ క్షణమందే యేసు క్రీస్తును నా

స్వరక్షకునిగా అంగీకరించుచున్నాను. ఆయన వాక్యము చెప్పినట్లుగా ఇప్పుడే నేను రక్షించబడ్డాను. దేవా నీకు వందనాలు నన్ను ప్రేమించినందుకు నాకొరకు నాస్థానములో మరణించినందుకు యేసు నీవు అద్భుత కరుడవు నేను నిన్ను ప్రేమిస్తున్నాను.

జగత్పునాధి వేయబడక మునుపే నా పట్ల నీవు కలిగిన ఉద్దేశ్యాలు నెరవేరునట్లు ఇప్పుడు నీ ఆత్మ సహాయమును కోరుకొను చున్నాను. మంచి విశ్వాసుల సహవాసమునకు సంఘమునకు నేను ఆత్మీయంగా బలపడునట్లు నన్ను నడిపించండి యేసు నామములో ఆమేన్

***దేవుడు మిమ్ములను దీవించును గాక !***

రచయిత గురించి

రిచర్డ్ బ్రెంటన్ గారు కోలమర్ బ్రంటన్ అను వ్యవస్థను 1981 సం॥లో న్యూజిలాండ్‌లో ప్రారంభించిరి. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ విభాగంలో న్యూజిలాండ్ దేశంలో పేరు గాంచిన సంస్థ వారు 2014లో పదవీ విరమణ చేసి, అప్పటి నుండి న్యూజిలాండ్ లోనూ ప్రపంచ వ్యాప్తంగా దేవుని వాక్యం బోధించుటకు ప్రతిష్టించు కొనెను. మరియు వారు **ఎనాయింటెడ్ ఫర్ వర్క్** అనే పుస్తకమును కూడా వ్రాసి నారు. నీవు పని చేసే ప్రదేశమును అద్భుతమైన దైవిక శక్తితో ప్రపంచాన్ని ప్రభావితం చేయుటకు ఆహ్వానము తెలియజేసే పుస్తకం.

ఈ పుస్తకమును చదివినందుకు కృతజ్ఞతలు. ఈ పుస్తకం చదివిన తరువాత మీరు పొందిన ఆశీర్వాదాలు అనుభూతులు మీ ఆశీర్వదించుట ద్వారా రూపాంతరం చెందిన అనుభవాలు సాక్ష్యాలు వినాలని ఆశించుచున్నాను.



Richard Brunton